నవతెలంగాణ 1
సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట
శుక్రవారం 03 ఫిబ్రవరి 2023

యూసుఫ్ భాయ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన నరోత్తం

నవతెలంగాణ-జహీరాబాద్



ముస్లిం యాక్షన్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ యూసుఫ్ నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను టీపీసీసీ నాయకులు వై నరోత్తం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నరోత్తం మాట్లాడుతూ.. అట్టడుగు వర్గాలకు చెందిన వారి సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేసిందన్నారు. మహమ్మద్ యూసుఫ్ ఎంతో కష్టపడి దశ దశలుగా అభివృద్ధి చెందాన్నారు. ఇలాంటి కార్యకర్తలకు తాను ఎల్లవేళలా అందగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కోహిర్ జెడ్పీటిసి రాందాస్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ మోయిజ్ , వివిధ సంఘాల నాయకులు యూసుఫ్, వహీద్ ,మహిఉద్దీన్, అయూబ్, ఎజాస్ పాషా, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

బడ్జెట్ సమావేశాల్లో వీఆర్ఏల సమస్యలపై చర్చించాలి

నవతెలంగాణ-జోగిపేట



రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో వీఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించాలని వీఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం రాష్ట్ర కన్వీనర్ బైండ్ల రమేష్ మాట్లాడుతూ.. కొత్త రెవెన్యూ చట్టం 2020 వీఆర్వో వ్యవస్థ రద్దు, వీఆర్ఏ లందరికీ పే స్కేలు కల్పిస్తామని ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ హామీని ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం వీఆర్ఏల సర్వీస్ రూల్స్ రూపొందించకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర బడ్జెట్లో వీఆర్ఏల సమస్యలన్నింటినీ పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట వీఆర్ఏ సంఘం నాయకులు బిక్షపతి, బాలయ్య, నర్సింలు, లక్ష్మి, మల్లేశ్వరి, మంజుల, సరిత తదితరులు పాల్గొన్నారు.



పేద, మధ్యతరగతి ప్రజలకు అనుకూలంగా బడ్జెట్‌ను సవరించాలి

నవతెలంగాణ-చేర్యాల

పేద మధ్యతరగతి ప్రజలకు అనుకూలంగా కేంద్ర బడ్జెట్‌ను సవరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో డిమాండ్ చేశారు. బుధవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా వ్యవసాయ కార్మికులకు, రైతులకు పేద మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడే విధంగా లేదని కార్పొరేటు బడా పెట్టుబడిదారులకు మేలు చేసే విధంగా ఉందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను సవరించాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రం లోని పాత బస్ స్టాండ్ వద్ద ప్రధాన మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వెంకట మావో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వెంటనే ఉపసంహరించుకొని పేద మధ్యతరగతి వర్గాల ప్రజలకు, కార్మికులకు అనుకూలంగా సవరించాలని, బీజేపీ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ పేదలపై కుట్రపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. దేశంలో అత్యంత కీలకమైన శ్రామిక వర్గాలు, పేదలు, వ్యవసాయ కార్మికులు, రైతులు, ప్రజలకు పూర్తి వ్యతిరేకంగా బడ్జెట్ రూపొందించి ప్రవేశపెట్టారని ఇందుకు ఉదాహరణగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు గత సంవత్సరం బడ్జెట్లో 89 వేల కోట్లు కేటాయించగా ఈ సంవత్సరం బడ్జెట్ ను ఇంకా పెంచాల్సింది పోయి 60 వేల కోట్లకు కుదించారని, పేద ప్రజలకు సంబంధించిన ప్రజా పంపిణీ , విద్యా వైద్యం, ఉపాధి, నిత్యావసర వస్తువుల ధరల స్థిరీకరణ, రైతుల కు సంబంధించిన ఇన్పుట్స్, మద్దతు ధర, మహిళా సంక్షేమం లాంటి కీలకమైన అంశాలను పూర్తిగా విస్మరించిం దన్నారు. కేవలం కార్పొరేటు బడా కోటీశ్వరుల కు అనేక రాయితీలు కల్పించి మెప్పు పొందాలని చూస్తున్నదని, దీనిని వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, కార్మిక సంఘాలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయని వెంటనే ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను రద్దు చేసి ప్రజా సంక్షేమానికి అనుగుణంగా సవరించాలని డిమాండ్ చేశారు లేనియెడల రాబోయే రోజుల్లో అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం వచ్చే విధంగా ప్రభుత్వం దిగివచ్చేలా ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గుండ్ర రవీందర్, గొర్రె శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి బోయిని మల్లేశం, రైతు సంఘం మండల కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, ఘర్షపల్లి చంద్రం, బియ్య సిద్దులు తదితరులు పాల్గొన్నారు.



ఇళ్లు, స్థలాల... పోరాటం



- రెండు గదుల ఇళ్ల కోసం పేదల దీక్షలు
- కొన్ని చోట్ల డబుల్ ఇళ్ల నిర్మాణం పెండింగ్
- పట్టాలున్న పేదలక పొజీషన్ చూపని వైనం
- ప్రభుత్వ భూముల్లో ఇళ్ల స్థలాలివ్వాలనే డిమాండ్
- నేడు ఆందోళనలు, వినతులు..9న హైదరాబాద్‌లో ధర్నా

ఇళు.., ఇళ్ల స్థలాల కోసం పేదలు పోరాడుతున్నారు. పట్టణాల్లో స్వంత ఇళ్లులేక అద్దెలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్న నిరుపేదలు డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. అర్హులకే ఇవ్వాలని నెలల తరబడి దీక్షలు చేస్తున్నారు. ఇళ్ల స్థలాల కోసం పోరాడి పట్టాలు సాధించుకున్న వాళ్లకు పొజిషన్ చూపట్లేదు. ఇళ్లు, ఇళ్ల స్థలాల సమస్యల్ని పరిష్కరించడంలో ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహిస్తున్నందున ప్రజా సంఘాలు పోరాటాల్ని ఉధృతం చేస్తున్నాయి. శుక్రవారం మండల, మున్సిపల్, జిల్లా కేంద్రాల్లో ఆందోళన చేయనున్నారు. 9న హైదరాబాద్‌లో ధర్నా నిర్వహించనున్నారు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

డబుల్ ఇళ్ల కోసం దీక్షలు...అర్హులకు దక్కని ఇళ్లు

డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించిన చోట అర్హులైన పేదలకు కేటాయించలేదు. లాటరీ పద్దతి పేరిట అధికార పార్టీ అనుయాయులు, అనర్హులకే ఇళ్లను కేటాయించారు. ఇళ్ల కేటాయింపులో జరిగిన పొరపాట్లను సరిదిద్ది అర్హులైన వాళ్లకే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి జిల్లా అంధోల్ నియోజకవర్గంలో డాకూర్ గ్రామంలో పేదలు 150 రోజుల పాటు దీక్షలు చేశారు. ఇంత వరకు వారికి ఇళ్లు కేటాయించలేదు. జహీరాబాద్, పటాన్‌చెరు నియోజకవర్గాల్లోనూ నిరుపేదలైన అర్హులకు ఇళ్లు ఇవ్వాలని పేదలు ఆందోళన కార్యక్రమాలు చేశారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ కేంద్రంలో అనర్హులకు ఇళ్లు ఇవ్వడాన్ని నిరసిస్తూ 250 రోజులుగా పేదలు దీక్షలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. సిద్దిపేట జిల్లాలోనూ చాలా చోట్ల డబుల్ ఇళ్ల కోసం ఆందోళనలు జరుగుతున్నాయి. మరో పక్క ఉమ్మడి మెదక్‌లో మొదలు పెట్టిన డబుల్ ఇళ్ల నిర్మాణం కొన్ని చోట్ల ఆగిపోయింది. నిధుల్లేక కాంట్రాక్టర్లు పనుల్ని వదిలేశారు. సంగారెడ్డి జిల్లాలో 5745 ఇళ్ల నిర్మించాలి. ఇంత వరకు 3 వేల ఇళ్లు పూర్తవ్వగా మరో 2700 ఇళ్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయి. సంగారెడ్డి మండలంలోని ఇస్మాన్‌కాన్‌పేటలో ఇళ్ల నిర్మాణం మధ్యలోనే ఆపేశారు.

పట్టణాల్లో ఇళ్ల స్థలాల్లేని పేదలు

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో స్థలమున్న వాళ్లకు ఇంటి నిర్మాణం కోసం రూ.3 లక్షలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి వంటి జిల్లా కేంద్రాలే కాకుండా పటాన్‌చెరు, జహీరాబాద్, గజ్వేల్, నర్సాపూర్, హుస్నాబాద్, తూప్రాన్, చేర్యాల, అమీన్‌పూర్, నారాయణఖేడ్, ఆందోల్, రామాయంపేట మున్సిపల్ పట్టణాల్లో ఇళ్లు, స్థలాల్లేని పేదలు లక్షల సంఖ్యల్లో ఉన్నారు. సంగారెడ్డి పట్టణంలో 7 వేల మంది వరకు డబుల్ ఇళ్ల కోసం దరఖాస్తు చేశారు. ఇలా ప్రతి పట్టణంలోనూ ఇళ్ల స్థలాల్లేని పేదలున్నారు. వీరికి రూ.3 లక్షల ఆర్థిక సాయం అందాలంటే ప్రభుత్వం పట్టణ శివారు ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూముల్ని ఇళ్ల స్థలాలకు కేటాయించి పట్టాలివ్వాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఇళ్ల స్థలాల కోసం పోరాటాలు

సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లోని అనేక మండల, పట్టణ కేంద్రాల్లో ఇళ్ల స్థలాల్లేని పేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలేసి పట్టాల కోసం కొట్లాడారు. సీపీఐ(ఎం) చేసిన పోరాటాల ఫలితంగా చాలా చోట్ల అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల స్థలాల కోసం భూముల్ని కేటాయించి పేదలకు పట్టా సర్టిఫికెట్లు ఇచ్చింది. మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట వంటి చోట్ల పేదలకు పట్టాలిచ్చిన స్థలాల్లోనే డబుల్‌బెడ్ రూం ఇళ్లు నిర్మించారు. పట్టాలున్న పేదలకు ఇళ్లు కేటాయిస్తామని చెప్పిన అధికారులు ఇళ్లు కట్టాక మాత్రం లాటరీ పేరిట పట్టాలున్న వాళ్లను విస్మరించారు. కొన్ని చోట్ల కంపెనీలు, రోడ్లు, డబుల్ ఇళ్ల పేరిట తిరిగి గుంజుకున్నారు. సంగారెడ్డి జిల్లాలోని జిన్నారం మండలంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలకు పట్టాలిచ్చి ఇప్పటి వరకు పొజీషన్ చూపలేదు. సదాశివపేట మండల కేంద్రంలో సీపీఐ(ఎం) పోరాటం వల్ల 5300 మంది పేదలకు 2012లో ఇళ్ల స్థలాలకు పట్టాలిచ్చారు. ఆ తర్వాత పొజిషన్ చూపలేదు. ఆ భూములు ఇప్పటికీ ఖాళీగానే ఉన్నాయి. ఆ భూమిలో పట్టాలున్న వాళ్లకు పొజిషన్ చూపి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల సాయం చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో పేదలు నెలల తరబడి ఆందోళనలు చేశారు. రామయణంపేట, మెదక్ పట్టణంలో ఇళ్ల స్థలాల కోసం పోరాడారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పట్టాలిచ్చింది. టీఆర్ఎస్ ప్రభుత్వం మెదక్‌లో పేదలకు పట్టాలిచ్చిన భూముల్ని లాక్కొని డబుల్ ఇండ్లను కట్టింది. అందులో పట్టాలున్న పేదలెవ్వరికీ ఇళ్లివ్వలేదు. పుల్కల్ మండలంలోని ముదిమాణిక్యంలో నిరుపేదలు పూరిగుడిసెల్లో ఉంటున్నా వాళ్లకు డబుల్ ఇళ్లు ఇవ్వలేదు.

నేడు ఆందోళనలు.. 9న ధర్నాలు

ఇళ్లు, ఇళ్ల స్థలాలు, డబుల్‌బెడ్‌రూం ఇళ్ల సాధన కోసం ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు జరగనున్నాయి. తహశీల్దార్, మున్సిపల్ కమీషనర్లు, ఆర్డీఓలు, కలెక్టర్లు అదనపు కలెక్టర్లను కలిసి వినతి పత్రాలు ఇవ్వనున్నారు. కార్యాలయాల ముందు ఆందోళనలు చేయనున్నారు. ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఇప్పటికే పలుచోట్ల పోరాటాలు జరిగాయి. ఈనెల 9 హైదరాబాద్‌లో ధర్నా నిర్వహించనున్నారు. ఇళ్లలేని, స్థలాల్లేని పేదలు అధిక సంఖ్యలో పాల్గొనాలని నాయకులు పిలుపు నిచ్చారు.

జీ20 ఆతిథ్యం, అంతర్జాతీయ చిరుధాన్యాలపై అవగాహన

నవతెలంగాణ-సంగారెడ్డి



జీ20 ఆతిథ్యం, అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సరంపై నెహ్రూ యువకేంద్ర సంఘటన్ సంగారెడ్డి ఆధ్వర్యంలో గురువారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఉమ్మడి మెదక్ జిల్లా యువజన అధికారి ఎం. రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్స రంగా ప్రకటించారన్నారు. చిరు ధాన్యాల వినియోగం ద్వారా ఆరోగ్యం బాగుంటుందన్నారు. యువత చిరు ధాన్యాల వాడకంపై గ్రామాల్లో విస్తృత ప్రచారం కల్పించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కౌన్సిల్ ఫర్ ఎర్త్ లీడర్ షిప్ అండ్ సస్టేనబిలిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ నక్క సాయి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. జీ20 సమావేశానికి భారతదేశం ఆతిథ్యం ఇవ్వడం మనకు గర్వకారణమన్నారు. అందరూ ఆధునికీకరణ పేరుతో పర్యావరణ పరిరక్షణ మరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతికి దగ్గరగా జీవించాలని సూచించారు. డీడీఎస్ శాస్త్రవేత్త రమేష్ మాట్లాడుతూ.. చిరు ధాన్యాలకు ప్రాచ్యుర్యం పెంచడంలో ముందంజలో ఉండడం భారత్ కు దక్కిన గౌరవంగా పేర్కొన్నారు. చిరు ధాన్యాల ప్రాముఖ్యత, చిరు ధాన్యాల విస్తీర్ణం తగ్గడానికి కారణాలు, సాగు విధానం, చిరు ధాన్యాల ఉపయోగాలు, పోషకాలు, విలువ జోడింపు గురించి వివరించారు. జిల్లా యువజన శాఖ అధికారి రామచందర్ రావు, తారా కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ, సుబేదార్ మేజర్ సురేంద్ర గురన్, నెహ్రూ యువ కేంద్ర కార్యక్రమ అధికారి జీ. కిరణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ అధికారులు జగదీష్, శివాదీప్తి, అభి జిత్, సిద్దులు, సిడబ్ల్యుసి సభ్యులు వెంకటేశం, నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్లు అనిల్ రెడ్డి, సాయిరాం, అజయ్ పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

నవతెలంగాణ - రామచంద్రాపురం



గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విజ్ఞాన సముపార్జన కోసం గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శాఖ గ్రంథాలయానికి నూతన భవనం నిర్మించబోతున్నట్లు ఆయన తెలిపారు. గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి తో కలిసి గ్రంథాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రతి ఏటా ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్లు విడుదల అవుతున్నాయని, ఇందుకు అనుగుణంగా నిరుద్యోగుల కోసం పోటీ పరీక్షల పుస్తకాలను గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచడం జరుగుతోందని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో ప్రజలను మేలుకొలిపె జాగృతజ్యోతులుగా, సామాజిక విజ్ఞాన కేంద్రాలుగా, సాంఘిక ఉద్యమాలకు వ్యూహ నిర్మాణ స్థావరాలుగా గ్రంథాలయాలు దేదీప్యమానంగా వెలుగొందాయని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

మూడోరోజుకు ట్రైడెంట్ కార్మికుల నిరసన

నవతెలంగాణ-జహీరాబాద్

కార్మికులకు ట్రైడెంట్ పరిశ్రమ యాజమాన్యం చెల్లించాల్సిన పీఎఫ్, ఎల్ఐసి బకాయిల డబ్బులను తక్షణమే చెల్లించాలని కార్మిక సంఘం నాయకులు మూడ్రోజులుగా పరిశ్రమ ఎదుట నిరసన తెలుపుతున్న విషయం విధితమే. కాగా కార్మిక సంఘం నాయకులు రాములు యాదవ్ మాట్లాడుతూ.. కార్మికులను గేటు ముందు నుంచి పక్కకు నెట్టేసి చక్కెర, మొలాసిస్ లారీలు, ట్యాంకర్లను ఫ్యాక్టరీ బయటికి తరలించేందుకు ట్రైడెంట్ చక్కర కర్మాగారం యాజమాన్యం ముమ్మరంగా ప్రయత్నిస్తోందన్నారు. ఈ మేరకు కర్మాగారం లోపల ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. తమకు రావాల్సిన బకాయిలు ఇచ్చేంత వరకు ఆందోళన ఆగదని, అప్పటివరకు గేటు ముందు నుంచి కదిలేది లేదని స్పష్టం చేశారు. దీంతో చక్కెర, మొలసిస్ లోడు చేసిన బండ్లు రెండు రోజులుగా కర్మగారంలో ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. డీలర్ నుంచి యాజమాన్యంపై పెరుగుతున్న ఒత్తిడి, లారీల యజమానులు డ్రైవర్ల నుంచి వస్తున్న ఇబ్బందులను అధిగమించేందుకు యాజమాన్యం బలవంతంగా కార్మికులను గేటు ముందు నుంచి తరలించేందుకు రెండు రోజులుగా శత విధాల ప్రయత్నిస్తోందన్నారు. కాగా కార్మికులు పెద్ద సంఖ్యలో గేటు ముందు గుమిగూడుతూ.. తమ బకాయలు చెల్లించాలని, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలంటూ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు.

నేటి నుంచే పీర్‌గైబ్ దర్గా ఉర్సు ఉత్సవాలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

న్యాల్కల్ 356వ ఉర్సు షరీఫ్ హజ్రత్ పీర్ గైబ్ సాహెబ్ దర్గా జాతర ఉత్సవాలు నేటి నుంచి ఈనెల 10 తేదీ వరకు ఘనంగా జరగనున్నాయి. వివిధ మండలాలు, పట్టణాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దర్గా జాతరలో పాల్గొనాలని ఉత్సవ కమిటీ అధ్యక్షులు సభ్యులు విజ్ఞప్తి చేశారు. జాతరలో భాగంగా రేపు కూరగాయల సంత, న్యాల్‌కల్, ఝరాసంగం, రాయికోడ్ మండలాల గ్రామాల గంధం ఊరేగింపు జరుగుతుందన్నారు. 5 న పశువుల మేకల సంత రెండ్రోజులు జరుగుతుంది. 6న కురేశి వారి గంధం బ్రహ్మాండంగా కవాలి జరుగుతుంది. సోమవారం మండలంలోని అన్ని గ్రామాల గంధం సమర్పిస్తారు. 7 రోజు దర్గా వద్ద అంతరాష్ట్ర కుస్తీ పోటీలు ఆసక్తికరంగా జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల్లో తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, పైల్వాన్లు పోటీలో పాల్గొననున్నారు. కుస్తీ పోటీలో గెలిచిన విజేతలకు జడ్పీటిసి 10 తులాల వెండి, గ్రామ సర్పంచ్ 6 తులాల వెండి, ఎంపీటీసీ 5 తులాల వెండి, ఉప సర్పంచ్ 5 తులాలు వెండి కడియాలను, ముంగి సయ్యద్ షకీల్ రూ.16,151 నగదు బహుమతులు ఇవ్వనున్నారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం, తాగునీటి ఏర్పాట్లు చేశారు.

కేంద్ర బడ్జెట్‌లో సవరణలు చేయాలి

నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా కార్మిక వ్యతిరేకంగా ఉన్నదని.. వెంటనే ఆ బడ్జెట్‌లో సవరణలు చేయాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు కే.రాజయ్య అన్నారు. గురువారం బొలారంలో ఆయన మాట్లాడుతూ.. బడ్జెట్‌లో కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. కార్మికులను ఆదుకోవడం కోసం ఎటువంటి చర్యలు తీసుకో లేదని, కార్మికులు చాలా రోజుల నుంచి ఎదురు చూస్తున్న సమస్యలు పరిష్కారం ఈ బడ్జెట్‌లో కాలేదన్నారు. ప్రధాన మంత్రి మోడీ అనేక సార్లు ఇచ్చిన వాగ్దానాన్ని ఈసారి కూడా బడ్జెట్లో విస్మరించారన్నారు. కార్మికులు ఈ బడ్జెట్లో తమకు రాయితీలు వస్తాయని పరిష్కారం అవుతాయని ఎదురు చూశారన్నారు. ప్రత్యేకంగా కార్మిక లేబర్ కోడ్‌లను రద్దు చేస్తుందని ఆశించారన్నారు. అలాగే కార్మికుల సంబంధించిన పిఎఫ్ వడ్డీ శాతం పెంపదలు ఉంటుందని ఆశించినా.. అవేమీ జరగలేదన్నారు. ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా అమ్మడం కోసం ప్రతిపాదించడం దుర్మార్గ మని అన్నారు. ప్రైవేటీకరనను వేగవంతం చేయడం దేశానికి ద్రోహం తప్ప వేరేది కాదన్నారు. బిజెపి కి కార్పొరెట్లు తప్ప వేరే అవసరం లేదని మరో సారి రుజువైందని అన్నారు. ఈ బడ్జెట్ కార్పోరేట్లకు అనుకూలం కార్మికులకు వ్యతిరేకంగా ఉందని అన్నారు. కనీస వేతనాల ఊసే లేదని అన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్, ఇన్సూరెన్స్ లాంటి మీద స్పష్టత ఏమాత్రం రాలేదని, కనీసం అటువైపు ఆలోచన కూడా చేయలేదని అన్నారు. స్కీములకు బడ్జెట్ పెంపుదల లేదని, రవాణా చట్టం, విద్యుత్ చట్టం లాంటివి ఉపసంహారిం చుకుంటూ దేమని కార్మికులోకం ఎదురుచూస్తే వాటి గురించి చూసే లేదన్నారు. రవాణ కార్మికుల కు వెల్ఫేర్ బోర్డు వస్తదని ఎదురు చూస్తే అది కూడా పరిష్కారం కాలేదని అన్నారు. సంక్షేమం గురించి ఊసే లేదన్నారు.

ఉపాధి హామీనీ ఎత్తివేయడానికి కేంద్రం కుట్ర



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

పేదల ఆహార భద్రతకు ముప్పు వాటిల్లే విధంగా, ఉపాధి హామీని ఎత్తి వేసే విధంగా, ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా కార్పొరేట్ మయం చేసేందుకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ఉన్నదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్ళ బండి శశిధర్ అన్నారు. గురువారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సిద్దిపేట కొత్త బస్టాండ్ వద్ద బడ్జెట్ ప్రతులను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదలకు ఆహార భద్రత ఆదాయం కల్పిస్తున్న ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్‌లో నిధులు తగ్గించి చట్టాన్ని ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదన్నారు. దేశంలో కూలీలకు పనులు కల్పించేందుకు రూ.3 లక్షల కోట్లపైగా అవసరం ఉండగా కేవలం రూ.35 వేల కోట్లు మాత్రమే కేటాయించి పేదల కడుపులు కొట్టేందుకు బడ్జెట్ రూపొందించారని విమర్శించారు. 2023-24 బడ్జెట్లో రూ.60 వేల కోట్లు మాత్రమే కేటాయించారని, గత బడ్జెట్ కంటే రూ.28600 కోట్లు తగ్గించారన్నారు. 60 వేల కోట్లలో 16 వేల కోట్లు గత బకాయిలే ఉన్నాయని, ఈ సంవత్సర బకాయిలు కూడా ప్రభుత్వ లెక్కల ప్రకారం 25 వేల కోట్ల పైగా ఉన్నాయని, వీటన్నిటికి పోను మిగిలే 35 వేల కోట్లు దేశంలో కోట్ల మంది కూలీలకు ఏమాత్రం సరిపోదన్నారు. ఉపాధి హామీ పథకంలో రకరకాల పేరుతో ఉదయం సాయంత్రం హాజరు అని, ఆధార్ అనుసంధానమని రోజుకు పొద్దున సాయంత్రం ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలని ఎస్ఎంఎస్లు పెట్టాలని రకరకాల పేర్లతో కూలీలకు పని లేకుండా చేస్తున్నారని పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ పేదలకు ఎంతో ఆసరాగా ఉన్న ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే నిధుల తగ్గింపు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ఆలోచనలను విరమించుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలకు సిద్ధమవుతామని తెలిపారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, కార్యదర్శి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రెడ్డమైన అరవింద్, నాయకులు జాలిగపు శిరీష, కర్రోల నవీన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఖలీల్‌పూర్ సర్పంచ్ జగదాంబ అన్నారు. ఖలీల్‌పూర్‌లో రెండో విడత కంటి వెలుగు ప్రోగ్రాంను సర్పంచ్ జగదాంబ, ఎంపీటీసీ జ్యోతి పంచాయతీ కార్యాలయంలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి చూపు పరీక్షలు చేసుకోవాలన్నారు. గ్రామస్తులు మిర్జాపూర్ (బి) అశోక్ రెడ్డి, మానయ్య, పూర్ణచందర్, ఆసుపత్రి వైద్యులు నుపేన్ చక్రవర్తి, శిరీష, కార్యదర్శి శిల్ప, ఐకెపి సిద్దు, మల్లికార్జున్, అంగన్వాడి ఆశ వర్కర్లు ఉన్నారు.

పైడిపల్లి కంటివెలుగులో ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-నారాయణఖేడ్



మండలంలోని పైడిపల్లి కంటివెలుగు క్యాంప్ కార్యక్రమాన్ని డాక్టర్ బి.రాజేశ్వర్, ఇంచార్జ్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కంటివెలుగు టీం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయక్ష్మి, కృష్ణారెడ్డి, లక్ష్మీ నారాయణ, పీఎంఓఓ శోభ, జట్ల భాస్కర్ హెల్త్ అసిస్టెంట్, జానకి, మమత, ఏఎన్ఎంలు హరిశుకుమార్, డీఈఓ, చంద్రమ్మ ఏడబ్ల్యూటీ, పద్మ, కరుణ, ఆశా కార్య కర్తలుతదితరులు పాల్గొన్నారు.



వ్యాంగ్ సోలార్ సొసైటీ 8వ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సంగారెడ్డి

దివ్యాంగ్ సోలార్ సొసైటీ 8వ వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సోలార్ సొసైటీ అధ్యక్షురాలు జుబేదా ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా డీసీసీబీ ఉమ్మడి మెదక్ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం పాల్గొని అందరికి దివ్యాంగ్ సోలార్ సొసైటీ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతిభకు వైకల్యం అడ్డు కాదన్నారు మానసిక శారీరక వైకల్యం ఉన్నదని మనోవేదన గుడి కాకుండా ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించడం పెద్ద కష్టమేమీ కాదని సూచించారు. సోలార్ సొసైటీ దినదిన అభివృద్ధి చెందాలని ఆయన ఆకర్షించారు. కొండాపూర్ ఎంపీపీ మనోజ్ రెడ్డి ,ప్రముఖ సంఘ సేవకులు కృష్ణవేణిశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో వికలాంగులకు నిధులు పెంచాలి




నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర ప్రభుత్వం పెట్టిన బడ్జెట్‌ను సవరించి వికలాంగులకు ఐదు శాతం నిధులు కేటాయించాలని ఎన్పీఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అడివయ్య డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో వికలాంగులకు కేటాయింపుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ గురువారం సంగారెడ్డి కొత్త బస్టాండ్ దగ్గర ఎన్పీఆర్డీ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడ్జెట్ కేటాయింపులో వికలాంగుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించిందన్నారు. 2022-23లో కేటాయించిన మొత్తం రూ.196 కోట్లు మాత్రమే అన్నారు. వికలాంగుల (హక్కుల) చట్టం అమలు పథకానికి గత సంవత్సరం బడ్జెట్ కంటే ఈ సంవత్సరం రూ.90 కోట్లు తగ్గించడంద్వారా వికలాంగుల చట్టం అమలును నిర్వీర్యం చేయడానికి కేంద్ర కుట్రలు చేస్తున్నదని స్పష్టమవుతున్నదన్నారు. గత సంవత్సరం రూ.240.39 కోట్లు కేటాయించి, ఈ ఏడాది రూ.150 కోట్లకు ఎందుకు తగ్గించిందని ప్రశ్నించారు. ఆర్‌పిడి చట్టం ద్వారా నిర్దేశించబడిన ఐదేళ్ల వ్యవధిలో యాక్సెస్‌బిలిటీ నిబంధనలను అవలు చేయకపోవడానికి కారణం నిధులు కేటాయించక పోవడమేనన్నారు. పార్లమెంట్ ఆమోదించిన నేషనల్ ట్రస్ట్ మరియు రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వంటి చట్టాల అమలుకు నిధులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. వికలాంగులందరికీ ఉచిత విద్యా మరియు ఆరోగ్య సంరక్షణను పట్టించుకోవడానికి ప్రభుత్వం నిరాకరించి ఉందన్నారు. ఇందిరాగాంధీ జాతీయ వికలాంగుల పెన్షన్ పథకానికి రూ.290కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. ఈ నిధులతో వికలాంగుల పెన్షన్ పెంచడం ఎలా సాధ్యం అవుతుందని ప్రశ్నించారు. 2011నుండి పెన్షన్ కేవలం రూ.300 ఇస్తున్నదని దీంతో వికలాంగులు ఎలా బతుకుతారన్నారు. 2011 జనాభా లెక్కల ద్వారా గుర్తించబడిన వికలాంగ జనాభాలో కేవలం 3.8 శాతం మాత్రమే ఈ పథకం ప్రయోజనాన్ని పొందుతున్నారని అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల వికలాంగులకు ఉపాధి అవకాశాలు ఉన్నాయని అలాంటి పథకానికి నిధుల కేటాయింపులో నిర్లక్ష్యాన్ని చేశారన్నారు. ప్రధాన మంత్రి పోషణ్‌యోజన, ఐసిడిఎస్ మరియు ఆహార సబ్సిడీల కేటాయింపులలో కోతలు వికలాంగుల సంక్షేమం మీద తీవ్ర ప్రభావం చూపిస్తాయన్నారు ప్రభుత్వ రంగంలో ఉద్యోగావకాశాలు తగ్గిపోతున్న కారణంగా ఉపాధి సంక్షోభాన్ని అధిగమించేందుకు ప్రైవేట్ రంగంలో వికలాంగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రోత్సాహకాలు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 2024 నాటికి సికిల్ సెల్ అనీమియా (వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం వైకల్యంగా గుర్తించబడింది) నిర్మూలనకు ఒక మిషన్‌ను ప్రారంభించి, గిరిజన ప్రాంతాల్లో 7 కోట్ల మందికి పైగా ప్రజలను పరీక్షించే వాగ్దానం మాత్రమే బడ్జెట్లో చేశిసరని అన్నారు. ఆర్థిక మంత్రి అనర్గళంగా మాట్లాడిన సప్తఋషి మార్గనిర్దేశం చేసిన 'సమిష్టి అభివృద్ధి'లో 'వికలాంగులను ఎలా భాగస్వామ్యం చేస్తారో ఎందుకు ప్రకటించలేదన్నారు. బడ్జెట్‌ను సవరించి వికలాంగులకు ఐదు శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. వికలాంగులు వినియోగిస్తున్న రాయితీలను ఎత్తి వేసేందుకు బడ్జెట్ దోహదం చేస్తుందని అన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ. మనిక్, కేవీపీఎస్ నాయకులు అశోక్, ప్రవీణ్, దాసు, శివకుమార్, శివ, దత్తు పాల్గొన్నారు.


సొంత ఖర్చులతో విద్యార్థులకు ఉచితంగా స్నాక్స్

నవతెలంగాణ-పుల్కల్



పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని శివంపేట ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆ గ్రామ సర్పంచ్ రాజిరెడ్డి తన సొంత ఖర్చులతో ప్రతీరోజు సాయంత్రం 79 మంది పదో తరగతి విద్యార్థులకు స్నాక్స్ అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులకు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రత్యేక తరగతులు జరుగుతున్నాయి. కాగా ఆ విద్యార్థులకు అల్పాహార సమస్య వస్తున్నదని గత నెల 26న పాఠశాల ప్రధానోపాధ్యాయులు తన దృష్టికి తెచ్చారన్నారు. దీంతో స్పందించి 40 రోజులపాటు 79 మంది విద్యార్థులకు ప్రతిరోజు రూ.300 రూపాయలు ఖర్చు చేస్తూ సాయంత్రం స్నాక్స్ అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. నిరుపేద విద్యార్థులకు సహాయం అందించాలనే దృఢ నిశ్చయంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. అంతేకాకుండా గ్రామంలో ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఇలాంటి మంచి పనులు చేయాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ ఉపసర్పంచ్ నత్తి దశరథ్ ఎంపిటిసి కిరణ్ గౌడ్ విద్యా కమిటీ చైర్మన్ కాళిదాస్ పాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
సంగారెడ్డి
శుక్రవారం 03 ఫిబ్రవరి 2023



ఎంసీహెచ్ భవన నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో గత రెండు నెలల క్రితం ఎంసిహెచ్ భవన నిర్మాణానికి మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన బహిరంగ సభలో 8 నెలల్లో భవనాన్ని నిర్మించి రోగులకు సేవలు అందిస్తామన్నారు. ఎంసిహెచ్‌కు కావాల్సిన వైద్య సిబ్బందితో పాటు నర్సింగ్ సిబ్బందిని నియమిస్తున్నట్టు ప్రకటించారు. శంకుస్థాపన చేసి రెండు నెలలు గడుస్తున్నా.. నేటికీ భవనం పనులు ప్రారంభం అవ్వకపోవడంతో నవతెలంగాణ పత్రికలో 'ఎంసిహెచ్ భవనం నిర్మాణం పనులు ప్రారంభం ఎప్పుడో' అని వార్త ప్రచురితమైంది. ఈ వార్తకు స్పందించిన మంత్రి హరీశ్‌రావు విద్యుత్ శాఖ అధికారులతో పాటు వైద్య శాఖ అధికారులతో చర్చించి తక్షణమే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. దీంతో భవన నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయి. దీంతో జహీరాబాద్ పట్టణ ప్రజలతో పాటు కమ్యూనిటీ వైద్యశాలకు వస్తున్న రోగులు ఈ పనులను చూసి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రూ 2.5 లక్షల ఎల్ఓసి అందజేత



నవతెలంగాణ-రామచంద్రాపురం

నిరుపేదలకు కార్పోరేట్ స్థాయి వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజికి చెందిన తులసి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ఎల్ఓసికి దరఖాస్తు చేసుకోగా.. ప్రభుత్వం 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి మంజూరు చేసింది. ఈ మేరకు గురువారం సాయంత్రం తులసి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జీఎంఆర్ ఎల్ఓసి అనుమతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, బి ఆర్ ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



జాతర పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-జహీరాబాద్

ఝరాసంఘం మండలంలోని కేతకి సంగమేశ్వర దేవస్థానం జాతర పోస్టర్‌ను జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు గురువారం ఆవిష్కరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేతకీ సంగమేశ్వర స్వామి దేవస్థానం, ఝరాసంగం వారి - మహా శివరాత్రి నవాహ్నిక జాతర మహోత్సవముల వాల్ పోస్టర్‌నీ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దక్షిణ కాశీగా పేరుగాంచిన కేతకి సంగమేశ్వర దేవాలయంలో భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా జాతరను ఘనంగా నిర్వహించాలని.. ఇందుకు కావాల్సిన సౌకర్యాలను వివిధ శాఖల అధికారులు చేపట్టాలని సూచించారు. ఆలయ చైర్మన్ వెంకటేశం, నాగన్న, నాగేశ్వర్, ఆలయ ఈఓ సభ్యులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులపై విచారణ జరిపించాలి

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డుల్లో చేసిన అభివృద్ధి పనుల పైన విచారణ జరిపించాలని జోగి పేట మాజీ మార్కెట్ చైర్మన్ డిబి. నాగభూషణం డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రమేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయా అవార్డుల్లో జరుగుతున్న సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణాలు నాణ్యత లోపించాయని, వెంటనే వాటిపైన విచారణ చేసి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. జరుగుతున్న అభివృద్ధి పనుల పైన అధికారుల పర్యవేక్షణ లోపం కుట్టొచ్చినట్లు కనిపిస్తుంది అన్నారు. సిసి రోడ్లు, మురికి కాలువలు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు చేపట్టారన్నారు. పనులు చేసిన సంబంధిత పనులపై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షులు చాపల వెంకటేశం, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తుపాకుల సునీల్ కుమార్, మాజీ నీటి సంఘం చైర్మన్ మానయ్య, నాయకులు అల్లే గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



రామచంద్రాపురంలో మీట్ మార్కెట్

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రపురం డివిజన్‌లో త్వరలో మీట్ మార్కెట్ ఏర్పాటు చేయనున్నట్లు కార్పొరేటర్ పుష్ప నగేష్ తెలిపారు. గురువారం ఆర్కిటెక్ట్ మరియు ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ తో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. ఒక మోడల్ మీట్ మార్కెట్ రెండు ఫ్లోర్ లతో త్వరలోనే నాన్ వెజ్ మార్కెట్ ఒకటే ప్రదేశంలో అందుబాటులో ఉంచే విధంగా చుస్తునామని కార్పొరేటర్ తెలిపారు. త్వరలోనే ఎస్టిమేషన్ తయారు చేసి ఎమ్మెల్యే సహకారంతో నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభిస్తాం అని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మఖ్బుల్, రఫీక్, కిరణ్ గౌడ్, సీఎం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటి పన్ను చెల్లించండి.. గ్రామాభివృద్ధికి తోడ్పడండి

నవతెలంగాణ-ఝరాసంగం

2023- 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్నును ప్రతి ఒక్క గృహ యజమాని తప్పకుండా చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి ధన్‌రాజ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎల్గోయి గ్రామంలోనీ పంచాయతీ కార్యాలయాల్లో ఇంటి పన్ను వసూలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామం అభివృద్ధి బాటలు వేయాలంటే గ్రామంలో మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రతి ఒక్క గృహ యజమాని స్వచ్ఛంద చెల్లింపులు అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీశైలం, అంజన్న, స్వరూపమా, గోపాల్, ఏసప్ప, రాజు, జానీమియా తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగుకు విశేష స్పందన

నవతెలంగాణ-కల్హేర్

కంటి వెలుగులో భాగంగా గురువారం సిర్గాపూర్‌లో 181మందికీ కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలు అందించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తున్నదన్నారు. క్యాంపు మేడికల్ ఆఫీసర్ అరవిందు, పిహెచ్ ఎన్ నిర్మల ,మండల హెల్త్ సూపర్వైజర్ సుగుణ, ఆప్టోమెట్రిస్ట్ సరిత, ఏఎన్ఎంలు కవిత ,డిఈఓ మీనా, ప్రవీణ్ , ఎంపిహెచ్‌ఏ మెయిల్ తారాసింగ్, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి భూసేకరణ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దారులు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో సమావేశం నిర్వహించి భూ సేకరణ, స్లే బిట్స్, భూ సమీకరణ, ధరణి, ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ వీరారెడ్డితో కలిసి డివిజన్ వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి భూసేకరణ వేగవంతంగా పూర్తి చేసి, ఆయా భూములకు సంబంధించి అవార్డు పాస్ చేసి భూమిని స్వాధీనం చేయాలని సంబంధిత ఆర్డీఓ లకు సూచించారు. ఎలాంటి సమస్యలు లేకుండా త్వరితగతిన భూసేకరణ పూర్తి కావాలన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర, నేషనల్ హైవే 161 లకు సంబంధించి భూసేకరణ, స్వాధీనం చేసిన భూమి వివరాలను ఆరా తీశారు. అందుకు సంబంధించి పలు సూచనలు చేశారు. నారాయణఖేడ్ డివిజన్లో కొత్తగా మంజూరైన చెరువులకు సంబంధించి భూమిని స్వాధీనం చేయాలని సంబంధిత తహసిల్దార్ ఆర్డీవోకు సూచించారు.జిల్లాలో భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడం పై దృష్టి సారించాలని కోరారు. ధరణిలో ఎలాంటి పెండెన్సీ లేకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలన్నారు. అన్ని మండలాలకు సంబంధించి రెండు రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ పెట్టి పరి ష్కరించాలన్నారు. ధరణి సమస్యల పరిష్కారంలో నాగలి గిద్ద, మనూర్ తాసిల్దారులు బాగా పని చేస్తున్నారని కలెక్టర్ అభినందించారు. ఈనెల13 లోగా పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. బల్క్ భూ సమస్యలున్న గ్రామాలకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ చేపట్టి పరిష్కరించాలని సూచించారు. ఈ నెల 7 లోగా ఓటర్ కార్డ్ కు ఆధార్ అను సంధానం కనీసం 90 శాతం పూర్తి కావాలన్నారు.చౌక ధరల దుకాణాల డీలర్ల ఖాళీలను నోటిఫై చేయాలని ఆర్ డి ఓలకు సూచించారు. 15 రోజుల పాటు దృష్టి సారిస్తే అన్ని సమ స్యలు పరిష్క రించవచ్చన్నారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి అవినాష్ నాయక్,డిప్యూటీ ఇన్స్పెక్టర్స్ ఆఫ్ సర్వేరెవె న్యూ డివిజనల్ అధికారులు, తసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేటలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



నవతెలంగాణ-కల్హేర్

మండల కేంద్రమైన నిజాంపేట్‌లో ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి గురువారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఎస్డీఎఫ్ కింద మంజూరైన నిధులతో కొత్తకాలనీ నీరుడి గల్లీలో మురికి కాలువలు నిర్మాణానికి, శాలివాహం సంఘ భవనం, అంబేద్కర్ భవనం, గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద మంజూరైన రూ.25 లక్షల నిధులతో పాత గ్రామపంచాయతీ నుండి శివాజీ చౌక్ వరకు నిర్మించబోయే సీసీరోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన, భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు సక్రమంగా లేక గ్రామాల్లోని రోడ్లన్నీ బురద మయంగా మారుతున్నాయన్నారు. మెరుగైన రోడ్లు నిర్మించి ప్రజల కు ఇబ్బందులు తొలగించాలని ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నదన్నారు. డీపీఓ సురేష్ మోహన్ , ఎంపీపీ చాందీ బాయి రాంచందర్ చౌహన్, తనయుడు రమేష్ చౌహన్, సర్పంచ్ జగదీశ్వర చారి,వైస్ ఎంపీపీ సాయిరెడ్డి, ఉప సర్పంచ్ రాంచందర్ రావు, ఏఈ రాకేశ్, ఎస్సీ ఎస్టీ విసిలెన్స్ కమిటీ మెంబెర్ రాజు నాయక్, సర్పంచ్‌లు నవాబ్ పటేల్, సర్పంచ్ బాపు సెట్,గ్రామ వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరం



నవతెలంగాణ-జహీరాబాద్

ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరం లాంటిదని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. గురువారం క్యాంపు కార్యాలయంలో పడిగెల్ తండాకు చెందిన జైసింహకు రూ.44 వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో మొగు డంపల్లి మండల్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ శ్రీనివాస రెడ్డి , అర్జున్‌చవాన్, మధు చవాన్, హరీష్‌సింగ్ జాదవ్ పాల్గొన్నారు.

వీఆర్ఏల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలి



నవతెలంగాణ-జహీరాబాద్

వీఆర్ఏల సమస్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలను పరిష్కరించడంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు విఫలమయ్యారని వీఆర్ఏ జేఏసీ చైర్మెన్ నాగరాజు అన్నారు. ఈ విషయమై అసెంబ్లీలో గల మెత్తని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావుకు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నాగరాజు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తూ వీఆర్ఏల సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ప్రస్తుతం నూతన శాసనసభ భవనంలో మొట్టమొదట వీఆర్ఏల సమస్యలపై చర్చించి తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఎమ్మెల్యే మాణిక్యరావు కూడా వీఆర్ఏల సమస్యలను శాసనసభ సాక్షిగా చర్చకు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. జహీరాబాద్ డివిజన్లోని వీఆర్ఏలు జైపాల్, సంగమేశ్, రాజు, విలాయత్, నర్సింలు, రామచందర్ ,చంద్రన్న, మైనోద్దీన్, షౌకత్ అలీ పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక మోడీ బడ్జెట్‌ను తిరస్కరించండి



నవతెలంగాణ-హత్నూర

ఇటీవలే కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రవేవపెట్టిన 2023-2024 బడ్జెట్ పూర్తి కార్మిక, ప్రజా వ్యతిరేకంగా ఉన్నదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు ఆరోపించారు. మండలంలోని దౌల్తాబాద్‌లో గురువారం ముఖ్య కార్యకర్తలతో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఉన్న నిరుద్యోగాన్ని పోగొట్టడానికి గానీ, పెరుగుతున్న ధరలను తగ్గించడానికి గానీ, దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి గానీ ఈ బడ్జెట్ దోహదపడదన్నారు. ఇది కేవలం కార్పోటు సంస్థలకు, పారిశ్రామిక వ్యక్తులకు, ప్రైవేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉన్నదని దుయ్యబట్టారు. కార్మిక వ్యతిరేక బడ్జెటును తిరస్కరించాలని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. కార్మికులు దీర్ఘకాలికంగా చేస్తున్న డిమాండ్ల పరిష్కారానికి ఈ బడ్జెట్ ఎటువంటి పరిష్కారం చూపలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఐసీడీఎస్, మధ్యాహ్న భోజనం, జాతీయ ఆరోగ్య మిషన్, జాతీయ విద్యా మిషన్, జాతీయ జీవనోపాదుల మిషన్‌లకు మోడీ ప్రభుత్వం నిధులు కేటాయింపు చేయలేదన్నారు. అసంఘటితరంగా కార్మికుల సంక్షేమానికి ఈ బడ్జెట్లో పట్టింపు లేదన్నారు. ఈపీఎస్ పెన్షనర్ల కనీస పెన్షన్ పెంచాలని లక్షలాదిమంది వృద్ధాప్యంలో ఉన్న పెన్షనర్లు చేస్తున్న ఆందోళనను మోడీ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. పెన్షనర్లకు ఎటువంటి కేటాయింపులు చేయలేదని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణకు మోడీ ప్రభుత్వం పూనుకుందన్నారు. ప్రజలు వినియోగించే బ్రాండెడ్ దుస్తులు, మిగిలిన వస్తువుల ధరలు భారీగా పెంచడం అన్యాయమన్నారు. బడ్జెట్లో ప్రసంగంలో ప్రపంచం తమ విజయాలను చూసి మెచ్చుకున్నట్లుగా చెప్పారు. ఈ బడ్జెట్లో గొప్పలు చెప్పుకోవడం తప్ప వాస్త వాలకు చోటు లేదన్నారు. కార్మిక వ్యతిరేక మోడీకి రాబోయే ఎన్నికల్లో గుణపాఠం తప్పదన్నారు. సీఐటీయూ నాయకులు షబీర్, సాయిలు, బిక్షపతి, గోపాల్, రాజు, అశోక్ పాల్గొన్నారు.

విద్యారంగాన్ని విస్మరించేలా కేంద్ర బడ్జెట్



నవతెలంగాణ-సంగారెడ్డి

విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ఉన్నదని.. దాన్ని వ్యతిరేకిస్తూ గురువారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ ప్రభుత్వ హైస్కూల్ ముందు రోడ్డుపై కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ.. నేడు దేశం విద్యా రంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిగణాలోకి తీసుకోకుండా మోడీ సర్కార్ 2023-24 బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజిక విద్యార్థుల ప్రయోజనాలు, ఇబ్బందులు ఇవేవీ ఈ బడ్జెట్ లెక్కల్లోకి తీసుకోకుండా.. బడా కార్పొరేట్లు నడిపిస్తున్న విద్యాసంస్థలకు కొమ్ముకాసే విధంగా బడ్జెట్ ఉన్నదన్నారు. ఎన్నికలు ఉన్నాయని కర్నాటకకు ప్రత్యేక కేటాయింపులు చేసే ఘనత మోడీసర్కార్‌కే దక్కిందన్నారు. ప్రభుత్వ విద్యా రంగం అభివృద్ధి కోసం ప్రసంగంలో ఎక్కడ కూడా ప్రస్తావించకపోవడం సిగ్గుచేటు అన్నారు. కొఠారి కమిషన్ ప్రకారం విద్యారంగానికి 10 శాతం నిధులు కేటాయించాలి కానీ 2.50శాతం మాత్రమే కేటాయించడం ప్రభుత్వ విద్యా రంగాలను గాలికొదిలేయడం తప్ప మరొకటి కాదన్నారు. స్థూల జాతి ఉత్పత్తిలో 8శాతం కేటాయించాలి కానీ 3శాతం కూడా కేటాయించకపోవడం దుర్మార్గ మన్నారు. కొఠారి కమిషన్ ప్రకారం కేంద్ర ప్రభుత్వం విద్యార ంగానికి పున రాలోచన చేసి 10శాతం నిధులు కేటాయిం చాలన్నారు. కేంద్ర ప్రభుత్వానికి పునరాలోచన లేకపోతే రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వం పడిపోయే విధంగా పోరా టాలు చేసి బుద్ధి చెప్పాల్సి వస్తుందన్నారు. ఉపాధ్యక్షులు మహేష్, టౌన్ నాయకులు శ్రీకాంత్, రాజేష్ , విద్యార్థులు ఉన్నారు.

బాల కార్మిక నిర్మూలన.. సామాజిక బాధ్యత



నవతెలంగాణ-సంగారెడ్డి

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ఓ సామాజిక బాధ్యత అని జిల్లా ఎస్పీ యం. రమణ కుమార్ అన్నారు. జనవరి 1వ తేది నుంచి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ స్మైల్-IX బృందాలు దాడులు నిర్వహించి 112 మంది బాల కార్మికులకు విముక్తి కల్పించారన్నారు. ఆపరేషన్ స్మైల్-IX రివ్యూలో భాగ్యంగా గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ మాట్లాడుతూ.. ఇప్పటికీ ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో బాల కార్మిక వ్యవస్థ ఒకటన్నారు. కార్మికులుగా పనిచేసే 5 నుంచి 14 సంవత్స రాల లోపు పిల్లల్ని బాలకార్మికులుగా పరిగణిస్తారని, పిల్లలు ఎవరైనా బాలకార్మికులుగా ఉన్నారంటే వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగినట్లేనని అన్నారు. పరిశ్రమలు, వ్యవ సాయం, తయారీ, మైనింగ్, నిర్మాణ రంగం, కర్మాగా రాలలో, హోటల్స్‌లో, రైల్వే, బస్సు స్టేషన్‌లు, బిక్షాటన, సేవలు సహా అనేక రంగాల్లో బాలలు కార్మికులుగా పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి సరైన విద్య లేకపో వడంతో ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని, పోటీతత్వంతో నిండిన సమాజంలో అన్నిరకాలుగా వెనుకబడిపోతున్నారన్నారు. పెద్దవారయ్యాక సరైన ఉపాధి దొరకని కారణంగా పలువురు నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ఉపాధి మార్గాలు వెతుక్కునేందుకు సరైన మార్గదర్శనం, ఆర్థిక తోడ్పాటు లేకపోవడం, నైపుణ్యలేమి వంటి కారణాల వల్లే ఇలా మారుతున్నారన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని.. చిన్నారులే దేశ ప్రగతికి సోపానాలన్నారు. కానీ అభివృద్ధిలో పరుగులు పెడుతున్న నేటి హైటెక్ యుగంలోనూ ఇంకా వెట్టిచాకిరి వ్యవస్థ చిన్నారుల బాల్యాన్ని చిదిమేస్తోందన్నారు. ఈ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకై తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ వివిధ శాఖల సహకారంతో ప్రతి ఏటా రెండుసార్లు జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్ మరియు జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్ వంటి కార్యక్రమాలను నిర్వహించి అనేక మంది బాలకార్మికులకు విముక్తి కల్పిస్తున్నదన్నారు. ఇందులో భాగంగానే ఈ సంవత్సరం జనవరి నెలలో ఆపరే షన్ స్మైల్-IXలో మొత్తం 112 మంది బాల కార్మికు లకు విముక్తి కల్పించామన్నారు. ఇందులో 26 మంది అమ్మాయిలు ఉండగా 86 మంది బాలురు ఉన్నారన్నారు. వారందరినీ సిడబ్ల్యుసి, డిసిపిఓ వారికి అప్పగించినట్టు తెలిపారు. తదుపరి పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజ రు పరచి పిల్లలకు, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. బాలలను కార్మికులుగా పెట్టు కున్న యజ మానులపై మొత్తం 34 కేసులు నమోదు చేశామన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్ 100కి గాని, 1098 చైల్డ్‌లైన్‌నెంబర్‌కు సమాచారం అందించాలన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట



నవతెలంగాణ-పటాన్‌చెరు

తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని మత్స్యకార సహకార సంఘం ప్రతినిధులు, అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ పాలనలో మత్స్యకారుల అభివృద్ధి జరిగిందని, మత్స్యకారుల ప్రతి ఇంటా సంతోషాలు నెలకొన్నాయన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో 38 మత్స్య సహకార సంఘాలు ఉండగా, 1752 మంది మత్స్యకారులు సభ్యత్వ నమోదు చేసుకున్నారన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మరో 4529 మత్స్యకారులు సభ్యత్వాలు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం ఈనెల 3వ తేదీ నుండి 15వ తేదీ వరకు జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. 18 నుంచి 65 ఏండ్ల వయస్సులోపు గల అభ్యర్థులు మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పరీక్షలకు హాజరై సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఫిబ్రవరి 15 లోపు సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని అధికారులకు, సొసైటీ ప్రతినిధులకు ఎమ్మెల్యే ఆదేశించారు.ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరించడంతోపాటు, మత్స్య సంపదను పెంచేందుకు వీలుగా ప్రతి సంవత్సరం వందల కోట్ల రూపాయలు వెచ్చిస్తూ ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఉత్పత్తికి అనుగుణంగా అత్యాధునిక సౌకర్యాలతో కూడిన మార్కెటింగ్ సదుపాయాల సైతం కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల మూలంగా ప్రతి మత్స్యకారులు ఆర్థికంగా అభ్యున్నతి సాధిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలో మత్స్యకార సొసైటీలకు శాశ్వత ప్రాతిపదికన పక్కా భవనాలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. సభ్యత్వ నమోదు పూర్తయిన అనంతరం రాష్ట్ర పశువర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, జిల్లా మంత్రి హరీష్ రావులతో కలిసి నియోజకవర్గ స్థాయిలో మత్స్యకారుల సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, మత్స్యశాఖ అధికారి సతీష్, సహకార సంఘం ప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు దశరథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నూతన టోల్‌టాక్స్ వద్ద వాహనదారుల ధర్నా

- పుల్కల్ ఉమ్మడి మండల వాహనదారులకు ఉచిత పాసులు ఇవ్వాలని డిమాండ్



నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని తార్దాన్‌పల్లి గ్రామ శివారులో నిర్మించిన టోల్ ప్లాజాను గురువారం ఉదయం 8 గంటల కు ప్రారంభించగా.. విషయం తెలుసుకున్న పుల్కల్ ఉమ్మడి మండల ప్రజలు ఆ టోల్‌ప్లాజా వద్ద భారీ ఎత్తున చేరుకుని ధర్నా నిర్వహిం చారు. టోల్ ప్లాజా నిర్మాణ సమయంలో చుట్టుపక్కల 20 కిలోమీటర్ల వరకు పలు రకాల వాహనాలకు ఎలాంటి రుసుం తీసుకోమని చెప్పినప్పటికీ.. నేడు నాలుగు చక్రాల వాహనాలకు నెలకు రూ.350 చెల్లించాలని చెబుతున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు మాట్లాడుతూ.. 161 అకోలా నాందేడ్ జాతీయ రహదారిలో తమ విలువైన భూములు కోల్పో యామని.. అలాంటి తమను మళ్లీ టోల్ ట్యాక్స్ ఎలా చెల్లించమంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికంగా ఉంటున్న ప్రజలు, రైతులు వివిధ పనుల కోసం



వెళ్లాలన్నప్పుడు ఈ టోల్ ద్వారా చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. కాబట్టి సుల్తానూర్, తార్దాన్ పల్లి, చక్రియాల గ్రామాల వద్ద అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణాలు వెంటనే నిర్మించాలన్నారు. అంతేకాకుండా రోడ్డు విస్తీర్ణ పనులలో భూములు కోల్పోయిన వారికి టోల్ ప్లాజాలో ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలన్నారు. ఇక్కడి ఉమ్మడి పుల్కల్ మండల ప్రజలకు ఎలాంటి రుసుము తీసుకోకుండా ఉచిత పాసులు ఇవ్వాలన్నారు. ఈ ధర్నా ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు చేపట్టడంతో జాతీయ రహదారిపై వాహనాలు భారీగా నిలిచిపోయాయి.విషయం తెలుసుకున్న పుల్కల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఇరువురి తో మాట్లాడారు. వారి సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా తగు చర్యలు తీసుకోవాలని టోల్‌ప్లాజా యజమాన్యానికి సూచించారు. దీంతో స్థానికులు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని టోల్ ప్లాజా యజమాన్యానికి అందజేశారు. పోలీసుల హామీతో ధర్నాను విరమించారు. ఈ సమస్య పరిష్కరించకుంటే ఇక్కడి ప్రజలను ఏకం చేసి టోల్ ప్లాజా వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలు దహనం



నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో దళితులకు, గ్రామీణ ఉపాధి చట్టానికి నిధులు తగ్గించడాన్ని నిరసిస్తూ కులవ్యక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో గురువారం సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద కేంద్ర బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మరోసారి దళితులను మోసం చేసిందని.. బడ్జెట్లో న్యాయ సాధికారతకు కేటాయింపులు తగ్గించడమే అందుకు నిదర్శనమన్నారు. గత సంవత్సరం రూ. 1819.52 కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరం రూ.976.85 కోట్లకు తగ్గించారన్నారు. దేశంలో దళితుల జనాభా 20 శాతం ఉంటే 16 శాతానికి కూడా నిధులు కేటాయించడం లేదన్నారు. దళితుల జనాభా ప్రాతిపదికన బడ్జెట్లో నిధులు కేటాయింపుకు బడ్జెట్‌కు సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా దళితులపైన దాడులు హత్యలు మానభంగాలు జరిగిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితిలో లేదు దళితులకున్న చట్టాలను ఎస్సీ ఎస్టి అట్రాసిటీ, సబ్ ప్లాన్ చట్టాలను నిర్వీర్యం చేసిందని అన్నారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు, హక్కుల పైన దాడి చేస్తుందని దుయ్యబట్టారు. మోడీ ప్రభుత్వం ప్రతీ బడ్జెట్లో ఉపాధి హామీ చట్టానికి కేటాయింపులు తగ్గిస్తూ వస్తున్నదన్నారు. గత బడ్జెట్లో రూ.89 వేల 400 కోట్లు కేటాయిస్తే ఈయేడు 60వేల కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. ఈ బడ్జెట్ ఎస్సీ ఎస్టీ బీసీ ఓసీలోని పేదలకు వ్యతిరేకంగా ఉన్నదన్నారు. ఉపాధి హామీని పటిష్ట పరిచే విధంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలందరిని సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి. అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యులు దాస్, దత్తు డిబిఎఫ్ నాయకురాలు లక్ష్మి ఎస్ఎస్టి నాయకులు బస్వరాజ్ కెవిపిఎస్ నాయకులు శివకుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 3
మెదక్
శుక్రవారం 03 ఫిబ్రవరి 2023





చికెన్ ధరలు (కే.జీ)

ఫాంరేటు	- రూ.87
రిటైల్	- రూ. 109
విత్‌స్కిన్	- రూ. 158
స్కిన్‌లెస్	- రూ. 180

కంటి వెలుగుపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- మెదక్ అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్



నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంపై సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని మెదక్ అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని సర్దన గ్రామంలో ఆరోగ్య సిబ్బందిపై అదనపు పాలనాధికారి ప్రతిమ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హవేలీ ఘనపూర్ మండల పరిధి సర్దనలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుంచి వైద్యపరీక్షల వివరాలను ఆ మె పరిశీలించారు. కంటి వెలుగు పరీక్షలు ప్రారంభిం చి పది రోజులు అ వుతున్నా తక్కువ మందికి పరీక్షలు చే శారని ఆరోగ్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో శ్రీరామ్, ఎంపీఓ ప్రవీణ్ కుమార్, వైద్య సిబ్బంది, ఉన్నారు.

సైబర్ క్రైమ్ నేరాలపై ప్రజలకు అవగాహన

నవతెలంగాణ-చేగుంట



వ్యక్తిగత వివరాలు, బ్యాంకు వివరాలు, ఓటిపి ఎవరితో పంచుకోరాదని ఎస్సై 2 పోచయ్య పేర్కొన్నారు. చేగుంట మండల కేంద్రంలో సైబర్ క్రైమ్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారని, లక్కీ డ్రాలో మీరు ఎంపికయ్యారని, ఇంత డబ్బు వస్తుందని, మీరు కొంత వెచ్చిస్తే సరిపోతుందని ఫోన్ కాల్స్ చేస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. ఉద్యోగాల పేరిట మోసం, బ్యాంకు వివరాల కోసం ఆధార్, ఓటిపి నెంబర్లతో ఘరానా మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఎట్టి పరిస్థితుల్లో మీ వ్యక్తిగత వివరాలు ఎవరికి చెప్పవద్దని తగు జాగ్రత్తలు తీసుకోవాన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని తెలిపారు.

ప్రైవేట్ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

- మంత్రి హరీశ్‌రావుకు వినతి



నవతెలంగాణ-నర్సాపూర్

ప్రైవేట్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డి ఆధ్వర్యంలో ప్రైవేట్ కళాశాలల యజమాన్యాల అసోసియేషన్ సంఘం నాయకులు హైదరాబాదులో మంత్రి హరీశ్‌రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ నెల 5 నుంచి జరగనున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రైవేట్ కళాశాలల సమస్యలపై చర్చించి పరిష్కరించే విధంగా చూడాలని మంత్రికి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ కళాశాలల అసోసియేషన్ ఉమ్మడి మెదక్ జిల్లా జనరల్ సెక్రెటరీ దుర్గేశ్వర్ రెడ్డి, సంఘం నాయకులు ఉన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయింపు

- ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్ రూరల్

మెదక్ నియోజకవర్గంలో ఎన్ఆర్ఈజీఎస్, పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ద్వారా గ్రామాలకు సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి తెలిపారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీ కోసం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలోని మెదక్, హవేళిఘనపూర్, పాపన్నపేట, శంకరంపేట (ఆర్), నిజాంపేట్, మండలాల్లో సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, ఎర్రవల్లి దయాకర్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చేపల వేటకు వెళ్లి ఒకరి మృతి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

చెరువులో చేపలు పట్టడానికి వెళ్లిన వ్యక్తి చేపల వలలో చిక్కుకొని నీటిలో మునిగి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పోతారం గ్రామానికి చెందిన దుంపల యాదగిరి (50) బుధవారం సాయంత్రం ఐదున్నర గంటల సమయంలో మత్స్యకారుడు సాయంత్రం ఇంటి నుంచి వెళ్లినట్టు తెలిపారు. గురువారం వరకు తిరిగి రాకపోవడంతో మృతుని తండ్రి దుంపల రాజయ్య రాస మల్ల స్వామి సహాయంతో పోతారం గ్రామంలోని ఊర చెరువు వద్ద వెతికారు. చెరువు వద్ద మృతుని బట్టలు కనిపించగా మృతుని గురించి చెరువులో వెతకగా మృతుడు చేపల వల కాళ్లకు చేతులకు ఇరుక్కొని ఊపిరాడక మరణించడం జరిగిందని తెలిపారు. మృతుని భార్య దుంపల నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు మనోహరాబాద్ ఎస్సై సందీప్ రెడ్డి తెలిపారు

సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎంపీపీ



నవతెలంగాణ-చేగుంట

అనారోగ్య బారినపడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రోగులకు సీఎంఆర్ఎఫ్ ఒక వరంలా మారిందని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. ఉమ్మడి చేగుంట మండలం పోతాంశెట్టిపల్లి గ్రామంలో పి.మోహన్‌కు రూ,21 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును గురువారం జెడ్పీటీసీ శ్రీనివాస్‌తో కలిసి అందజేశారు. అనంతరం సింగిల్ ఫేస్ బోర్ మోటర్‌ను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో ముందుకు వెళుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నెల్లూరు, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసికల్లాసానికి దోహదపడతాయి



నవతెలంగాణ-రాయపోల్

విద్యార్థులు యువకులు శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు ఎంతో ఉపయోగకరమని క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని వడ్డేపల్లి సర్పంచ్ బచ్చు చంద్రశేఖర్ అన్నారు. గురువారం రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సహజమన్నారు. విద్యార్థులకు యువకులకు చదువుతోపాటు క్రీడలు కూడా జీవితంలో ఎంతో ముఖ్యమన్నారు. ఈ మండల స్థాయి క్రీడా పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన వడ్డేపల్లి జట్టుకు రూ.10వేల నగదుతో పాటు మెమోంటోను అందజేశారు. అలాగే ద్వితీయ స్థానంలో నిలిచిన రాయపోల్ జట్టుకు రూ.7000ల నగదు బహుమతి అందజేశారు. బేగంపేట పీఈటీ కనకయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి, గ్రామ యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పనుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

- ఆర్ అండ్ ఆర్ కాలనీలో పర్యటించిన జిల్లా కలెక్టర్.



నవతెలంగాణ-తొగుట : కాంట్రాక్టర్లు పనుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ హెచ్చరించారు. గురువారం గజ్వేల్ మండలం ముట్రాజ్‌పల్లి గ్రామ శివారులో మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజలు నివసిస్తున్న ఆర్ అండ్ ఆర్ కాలనీలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి కలెక్టర్ పర్యటించారు. ముంపు గ్రామాలు ఎర్రవల్లి, సింగారం, వేములఘాట్, పల్లెపహాడ్, ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామాల వాసులకు ఆర్ అండ్ ఆర్ కాలనీలో అవసరమైన మౌలిక వసతుల కల్పన, ఓపెన్ ప్లాట్ల గురించి ఒక్కో గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులతో చర్చించారు. ఓపెన్ ప్లాట్లు చేయాల్సిన లే అవుట్ పనులు భూమి చదును, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, ఎలక్ట్రిసిటీ పనులు త్వరగ పూర్తిచేయాలని కాంట్రాక్టర్ల ను ఆదేశించారు. ఆర్డీఓలు, అనంత రెడ్డి, విజేందర్ రెడ్డి, టిఎస్ఈడబ్లుఐడిసి ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డీఈ మదుసుదన్, మిషన్ భగీరథ డిఈ సుమలత, కాంట్రాక్టర్లు, నిర్మాణా ఏజెన్సీ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో కరెంట్ సమస్య తీరింది

నవతెలంగాణ-టేక్మాల్ : ఎమ్మెల్యే చొరవతో కరెంటు కోత సమస్య తీరిందని సర్పంచ్ శ్వేతా చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ఎల్లమ్మ టెంపుల్ ఆలయం ఆధ్వర్యంలో విద్యుత్ సమస్య ఉందని ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించిన ఆయన విద్యుత్ అధికారులతో మాట్లాడి, 25 కెవి ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో, సత్య గౌడ్, చంద్ర గౌడ్, సిద్ధిరాములు గౌడ్, రాజా గౌడ్, చంద్ర గౌడ్, మోహన్, శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

- రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి 30% నిధులు కేటాయించాలి
- మండల కేంద్రంలో డిగ్రీ, పిజి కళాశాల ఏర్పాటు చేయాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

ఈ నెల 5న జరిగే రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ సమావేశంలో విద్యా రంగానికి 30 శాతం నిధులను కేటాయించాలని అలాగే పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి డిమాండ్ చేశారు. విద్య రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలనే డిమాండ్‌తో గురువారం తూప్రాన్ పట్టణ కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ, ప్రదర్శన నిర్వహించి ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య రంగానికి నిధులు లేక విద్యను మొత్తం తుంగలో తొక్కేసే విధంగా నిధులు కేటాయిస్తున్నారని అన్నారు కావున వచ్చే విద్యా సంవత్సరానికి సరిపడా నిధుల కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న రూ.3500 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలన్నారు గత మూడు సంవత్సరాల నుంచి స్కాలర్షిప్ విడుదల లేక విద్యార్థులకు చదువుకు దూరమవుతున్నారన్నారు. అలాగే ప్రైవేటు కళాశాలల యజమాన్యాలు స్కాలర్షిప్ లేక విద్యార్థులను ఫీజులు కట్టే వరకు హాల్ టికెట్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రాష్ట్ర బడ్జెట్లో విద్య రంగానికి 30 శాతం కేటాయించకపోతే ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్, సంతోష్, డివిజన్ కార్యదర్శి కార్తిక్, నాయకులు పోచ్చయ, శివాజీ, రమేష్, చరణ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.





ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకే కంటి వెలుగు

- ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్ రూరల్

కంటి చూపుతో బాధపడుతున్న వారికి కంటి వెలుగు కార్యక్రమం ఒక వరం లాంటిదని 18 ఏళ్ళు పైబడిన ప్రతి ఒక్కరు కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో ఉద్యోగులకు ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవయవాలలో అన్నిటికన్నా ప్రధానమైనది కళ్ళని, ఏ చిన్న సమస్య వచ్చినా, కళ్ళు మసకగా కనిపించినా వెంటనే కంటి వెలుగు శిబిరాలలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వైద్య పరీక్షలతో పాటు అవసరమైన వారికి మందులు, ఐ డ్రాప్స్, కంటి అద్దాలు పూర్తిగా ఉచితంగా ఇస్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. అంతకు ముందు కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షిషాను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చందు నాయక్ పాల్గొన్నారు.



నవతెలంగాణ-వెల్దుర్తి

ప్రజల జీవితాల్లో వెలుగు నింపేందుకే సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలో మహమ్మద్ నగర్ తండా రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచి సుజాత పెంటయ్య, జెడ్పిటిసి రమేష్ గౌడ్, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ డాక్టర్ శిరీషలతో కలిసి ప్రారంభించారు. అనంతరం తాండ ప్రజలకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలకు ఉచితంగా కంటి చికిత్స నిర్వహించి ఆపరేషన్ చేయించి మందులను కంటి అద్దాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, ధర్మారం సర్పంచి శంకర్ రెడ్డి వైద్య సిబ్బంది తండా ప్రజలు పాల్గొన్నారు.



మన ఊరు మన బడి కింద పాఠశాలలకు నిధులు మంజూరు

నవతెలంగాణ-చేగుంట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మన బడి కింద నిధులు మంజూరు చేశారని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. ఇబ్రహీంపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన మన ఊరు మన బడి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సింగిల్ ఫేస్ బోరు మోటరును ప్రారంభించి మాట్లాడారు. సర్పంచ్ రాములు, పాఠశాల చైర్మన్ శేఖర్‌లు పాఠశాలలో నీళ్లకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, పాఠశాల విద్యార్థులకు ఒక బోర్ మోటర్ కావాలని తెలుపగా సొంత నిధులతో బోరు మోటార్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ ఎంపీపీ మాసుల శ్రీనివాసులు, స్థానిక సర్పంచ్ దొరగొల్ల రాములను శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శేఖర్, ఉప సర్పంచ్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజనేయులు, ఉపాధ్యాయులు ఎల్లం, రజిత, పాల్గొన్నారు.



ఇసుకను తరలిస్తుండగా అడ్డుకున్న గ్రామస్తులు



నవతెలంగాణ-మెదక్ రూరల్

మండల పరిధిలోని జానకంపల్లి గ్రామ శివారులోని వాగు నుంచి ఇసుకను తరలిస్తుండగా గ్రామస్తులు గురువారం అడ్డుకున్నారు. తమ గ్రామం నుంచి ఇసుకను తరలించకూడదని వేడుకొన్నారు ఇసుకను తరలిస్తే భూగర్భ జలాలు అడుగంటిపోయి బోరు బావుల నుంచి నీటి వుటలు తగ్గుతాయని వివరించారు. మెదక్ రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులను శాంతింప చేశారు. ఇక్కడి నుంచి వెళ్తున్న ఇసుకను ఎంఎన్ కెనాల్ నిర్మాణ పనుల కోసం వెళుతుందని వివరించారు. తమ గ్రామంలో అభివృద్ధి పనులకు ఇసుక పర్మిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

డీసీసీబీ సేవలపై కళాజాత కార్యక్రమం

నవతెలంగాణ-నర్సాపూర్

డిస్టిక్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కస్టమర్లకు అందిస్తున్న సేవలపై గురువారం నర్సాపూర్ పట్టణంలో కళాజాత కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ కోఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ విజయలక్ష్మి, ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణారావు, పిఎసిఎస్ సీఈవో వెంకటస్వామి గౌడ్, సిబ్బంది మహేష్, ప్రశాంత్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ విజయలక్ష్మి ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణారావులు మాట్లాడుతూ జిల్లా కో-ఆపరేటివ్ కేంద్ర బ్యాంకు నుంచి పాడి పరిశ్రమకు పౌల్ట్రీ పరిశ్రమకు గృహ నిర్మాణాలకు రుణాలు అందిస్తున్నట్లు వారు తెలిపారు. అంతేగాక ఆభరణాలపై రుణాలు ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కళాజాత కార్యక్రమంలో ప్రజలకు అర్థమయ్యే రీతిలో కళాకారులు పాటలు డాన్సులు నాటిక రూపంలో ప్రదర్శించారు. ఈ ప్రదర్శన పలువురిని ఎంతగానో ఆకట్టుకుంది. ఈ మేరకు ఖాతాదారులు కస్టమర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ అధికారులతో పాటు బ్యాంకు సిబ్బంది పీఏసీఎస్ సిబ్బంది కళాకారులు పాల్గొన్నారు.



విద్యారంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసిన బడ్జెట్

- తెలంగాణకు తీవ్ర అన్యాయం
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్



నవతెలంగాణ-మెదక్ టౌన్

పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన 2023 బడ్జెట్లో ఇటీవలి కాలంలో లేవనెత్తిన దాదాపు అన్ని విద్యారంగ అవసరాలను, విద్యార్థుల, సంస్థల డిమాండ్లను విస్మరించిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ అన్నారు. ఈ బడ్జెట్ విద్యపై ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మొత్తం బడ్జెట్ ప్రసంగంలో ఒక్కసారి కూడా 'ప్రభుత్వ విద్య' అనే పదాన్ని ప్రస్తావించలేదన్నారు. దీనిని బట్టి ఏంత నిర్లక్ష్యం ఉందో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. గత బడ్జెట్లో విద్యారంగానికి 2022-23 బడ్జెట్ అంచనా మొత్తంలో 2.64% కేటాయింపు చేస్తే ఈ బడ్జెట్ అంచనాలో 2.50%కి తగ్గిందన్నారు. ప్రతి సంవత్సరం ఈ అసమానతలు పెరుగుతున్నాయన్నారు. ం. కేంద్ర ప్రభుత్వం అత్యంత విద్యార్థి వ్యతిరేక బడ్జెట్‌పై ఎస్ ఎఫ్ ఐ అత్యంత తీవ్రమైన నిరసన చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కేంద్ర విద్యాసంస్థలను నిర్లక్ష్యం చేసిందన్నారు. తెలంగాణ విద్యారంగానికి తీవ్ర నిర్లక్ష్యం చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు ఎస్ఎఫ్ఐ పిలుపునిస్తుందని పేర్కొన్నారు.

చేగుంటలో రూ.10 కోట్ల అభివృద్ధి పనులు

నవతెలంగాణ- చేగుంట

మండలంలో పది కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేశామని, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో మరింత అభివృద్ధి చేసుకుంటామని స్థానిక సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. పాలకవర్గం పదవీ బాధ్యతలు చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం వార్డు సభ్యులతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పలు అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ చేగుంట మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం సుమారు రూ. 10 కోట్లు విలువ చేసే అభివృద్ధి పనులు చేశామన్నారు. సంవత్సర కాలంలో చేగుంటను అన్ని విధాల అభివృద్ధి చేసి జిల్లాల్లోనే చేగుంట గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సురేఖ ఎల్లేష్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.



అంగన్వాడీ కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు

నవతెలంగాణ-వెల్దుర్తి : మండల పరిధి ధర్మారం గ్రామంలో సామూహిక శ్రీమంతాలను అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ వేదవతి తో కలిసి ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, జెడ్పిటిసి రమేష్ గౌడ్, స్థానిక సర్పంచి శంకర్ రెడ్డిలతో కలిసి నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి మాట్లాడారు అంగన్వాడి కేంద్రంలో అందించే అదనపు పౌష్టికాహారాన్ని తీసుకొని పండంటి బిడ్డకు జన్మనివ్వాలన్నారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అంగన్వాడి కేంద్రం ద్వారా గర్భిణీలకు బాలింతలకు పాలు గుడ్లు బాలామృతం ఆకుకూరలతో కూడిన భోజనం అందించడం జరుగుతుందన్నారు. ప్రతి నెల సబ్ సెంటర్‌కు వెళ్లి హెల్త్ చెకప్ చేయించుకోవాలని అన్నారు.



పేదల ఇంటి స్థలాలకు హద్దులు ఏర్పాటు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

గతంలో పేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించి హద్దులు ఏర్పాటు చేయలేదు. కాగా ఉప సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పంచమి రేణు కుమార్ ఆధ్వర్యంలో గురువారం హద్దులను ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్ దత్తత గ్రామం గౌతోజీగూడలో 2004లో 457 సర్వేనంబర్ లో 74 మంది లబ్దిదారులకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలను మంజూరు చేసింది. అనంతరం లబ్దిదారులకు హద్దులు చూపకపోవడంతో స్థలం అలాగే ఉండిపోయింది. దాంతో గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణు కుమార్‌ల ఆధ్వర్యంలో గురువారం సర్వేయర్‌తో సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సెక్రెటరీ నందిని నాయకులు పాల్గొన్నారు.



ప్రజల సమస్యలు ఎత్తిచూపడానికే పాదయాత్ర

నవతెలంగాణ-తొగుట

తెలంగాణా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెడుతుందని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. గురువారం హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా దుబ్బాక నియోజకవర్గ పాదయాత్ర సందర్భంగా బండారు పల్లి, మెట్టు, గణపూర్ గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. వారి సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని, గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎత్తి చూపడానికే పాదయాత్ర చేస్తున్నామని తెలిపారు. దేశంలోనే ఆదర్శంగా తెలంగాణ ఉందని గొప్పలు చెప్పుకుంటున్న సీఎం కేసీఆర్ నేటికి రైతులకు లక్ష రుణమాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టిస్తామని, స్వంత స్థలంలో ఇల్లు కట్టుకుంటే రూ.5 లక్షలు ఇస్తామని, రూ.3 లక్షలు ఇస్తామని ప్రజలను మోసం చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. రైతు బందు ఇస్తున్నానని గొప్పలు చెప్పుకుంటూనే రైతులకు అందాల్సిన వ్యవసాయ సబ్సిడీలను ఎత్తివేశారని ఆరోపించారు. ఈ పాదయాత్రలో కాంగ్రెస్ నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూజల హరికృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు అక్కం స్వామి, విజయ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రెపాక తిరుపతి, వెంకట్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, కొంగరి నర్సింలు, బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.



పేదల సంక్షేమం కోసం పాటుపడుతున్న సీఎం కేసీఆర్

- తూప్రాన్ ఎంపీపీ గడ్డి స్వప్న వెంకటేష్ యాదవ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్





పేద ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని తూప్రాన్ ఎంపీపీ గడ్డి స్వప్న వెంకటేష్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని వట్టూరు గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలకు ఏది అవసరమో అది దూరదృష్టితో తెలుసుకొని అమలు చేసి ఆదుకుంటున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి, డాక్టర్లు ఆనంద్, స్రవంతి, ఆప్తమోలజిస్ట్ కల్యాణి, విజయలక్ష్మి, ఎంపీఓ రమేష్, ఎపియమ్ రుక్మిణి, వట్టూర్ సర్పంచ్ జానమ్మ, ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దొంగతనాలకు పాల్పడిన దొంగ అరెస్టు

- సీఐ షేక్ లాల్ మదర్



నవతెలంగాణ-నర్సాపూర్

పలు దొంగతనాలకు పాల్పడిన దొంగను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ షేక్ లాల్ మదర్ తెలిపారు. గురువారం నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై గంగరాజు తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హత్నూర మండలం మంగాపూర్ గ్రామానికి చెందిన ఎండి హుస్సేన్ (23) జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంతో దొంగతనాలకు పాల్పడుతున్నాడన్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించాక గతంలో సైతం దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడన్నారు. హుస్సేన్ వద్ద నుంచి 80 తులాల వెండి. బైకును స్వాధీన పరచుకొని, నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT KOTHAGUDEM
O.S. NO. 179/2022

Between :
Nune Sandhya Laxmi ....Plaintiff
AND
Thummala Suguna & others ....Defendants

NOTICE

To,
1) Thummala Suguna, W/o. Vivekarama Rao, age : 67 yrs, : Occu : Retired Government Employee,
2) Varindher Singh Kataria, S/o. Kataria, age : 49 yrs, Occ : Private Employee
3) Narmada Singh Kataria, W/o. Varindhar Singh Kataria, age : 44 yrs, Occu : Household,
All are R/o. H.No. 9-1545, Flat No. 953, YSR Colony, Jangaram Mandal, Bollaram R.C. Puram, Medak District. Telangana State.

That the above named plaintiff filed the suit against all of you for perpetual injunction restraining all of them from in any way interfere with peaceful possession and enjoyment of the plaintiff over the suit schedule property. The above case is posted to **27-02-2023** for your appearane before the above said hon'ble court. Hence, all of you are hereby directed to appear before the above said court at **10.30 A.M. on 27-02-2023** either in person or through your counsel, failing which the matter will be decided in your absence.

(By order of the Court)
ARIKALA RAVI KUMAR
Advocate District Court
Kothagudem
Bhadradri Kothagudem Dist.
Kothagudem Cell : 9440161575
Dt.02.02.2023



కార్యకర్తలను ఆర్థికంగా ఆదుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ



నవతెలంగాణ-గజ్వేల్

నిరుపేదలకు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఆర్థికంగా ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ పార్టీ ఇన్సూరెన్స్ చేయించారని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గురువారం గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామం చెందిన శ్రీరాముల కిషన్ రోడ్డు ప్రమాదంలో చనిపోగా పార్టీ ఇన్సూరెన్స్ ప్రకారం ఆయన కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల ఆర్థిక సాయం అందించినట్లు వారు చెప్పారు. పార్టీ కార్యకర్తలకు ఆర్థికంగా సామాజికంగా ఆదుకుంటున్నదన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకుపోయి 2023 ఎన్నికల్లో మరోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, పట్టణ అధ్యక్షులు నవాజ్, నాయకులు రమేష్ గౌడ్, ఎల్లయ్య, కనకయ్య శ్రీనివాస్, మురళి, బాల్‌రాజ్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాకు తరలిన ఉపాధ్యాయులు



నవతెలంగాణ-గజ్వేల్

హైదరాబాదులోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద చేపట్టిన ధర్నా కార్యక్రమానికి గురువారం ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా జోన్ కన్వీనర్ సుంచు నరేందర్ మాట్లాడుతూ వినాయక చవితి కి చందా ఇవ్వలేదనే కారణంతో దళిత ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌పై జరిగిన మూక దాడిని ఖండిస్తూ, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌కు తరలివెళ్లిన వారిలో కో కన్వీనర్ విద్యాసాగర్, వర్గల్ మండల ప్రధాన కార్యదర్శి రాములు, సీనియర్ నాయకులు ఎల్లయ్య, దామెర రాజయ్య, దమ్మని మల్లయ్య, ఉపాధ్యాయులు కటుకం రాజయ్య, శ్రీనివాస్, తుమ్మ సత్యం, భాస్కర్, రాజేందర్ తదితరులు ఉన్నారు.

నూతన హంగులతో పాఠశాలలకు కొత్త సొబగులు



నవతెలంగాణ-తొగుట

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని ఎంపీ పీ గాంధారి లత నరేందర్ రెడ్డి అన్నారు. మన ఊరు-మన బడిలో బాగంగా ఘనపూర్ ప్రాథమిక పాఠశాలలో నూతన వంటగది, ప్రహరీ గోడ,విద్యార్థులకు సామగ్రితో పాటు అన్ని వస్తువులు కల్పించి స్థానిక సర్పంచ్ కుంబాల వెంకటమ్మ కొమ్ము శరత్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేద విద్యార్థులకు విద్యను అందించేందుకు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్, ఎంఈఓ యాదవ రెడ్డి, ఏఎంసి చైర్మన్ దోమల కొమురయ్య, పిఎసి చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, రైతుబంధు మండలాధ్యక్షుడు భోదనం కనకయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పద్మశాలి సమాజ అభివృద్ధి కోసం రూ.1 లక్ష విరాళం



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని మార్కండేయ దేవాలయ 60వ వార్షికోత్సవ సందర్భంగా కల్వకుంట్ల రంగారావు ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, సిద్దిపేట పద్మశాలి సమాజ అభివృద్ధి కొరకు రూ.1 లక్ష విరాళంగా అందించారు. శ్రీ సాయి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జవున రమేష్ కల్వకుంట్ల వంశీధర్ రావుని సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సమాజ అధ్యక్షులు కాముని రాజేశం, పద్మశాలి సమాజ కార్యవర్గం, శ్రీ సాయి అసోసియేషన్ సభ్యులు పయ్యావుల ఎల్లం, పెంటం శ్రీకాంత్, గౌరీ శంకర్ గౌడ్, సురేందర్ గౌడ్, కొండలవాడి సతీష్, సురేష్, లాల్ యూత్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామీణ అభివృద్ధిలో దేశానికి దిక్సూచిగా గజ్వేల్

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ- గజ్వేల్

గ్రామీణ అభివృద్ధిలో దేశానికి దిక్సూచిగా గజ్వేల్ నియోజకవర్గం నిలిచిందని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపీపీ అమరావతి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు చెరుకు చంద్రమోహన్ రెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలో సర్పంచ్ బాలచంద్రం ఆధ్వర్యంలో ఉపాధి నిధులతో మంజూరైన రూ.10 లక్షల నిధులతో చేపట్టి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు సీఎం కేసీఆర్ నేతృత్వంలో పరుగులు పెడుతున్న విషయాన్ని వారు స్పష్టం చేశారు. గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి చెంది ఇతర దేశాలకు ఆదర్శంగా నిలిచిందని వారు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు కృషితోనే గజ్వేల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పల్లె ప్రగతితో గ్రామాల రూపురేఖలు మారాయని వారు పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధిలో దేశానికి తెలంగాణ రాష్ట్రం దిక్సూచిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షుడు కృష్ణ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-నంగునూరు

ఉపాధి హామీ కూలీలందరు తప్పకుండ పనికి పోవాలని ప్రజా ప్రతినిధులు అధికారులు సూచించారు. గురువారం నంగునూరు గ్రామ సర్పంచ్ చౌడు చర్ల మమత జయపాల్ రెడ్డి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించి గ్రామ అభివృద్ధికై పలు సూచనలు చేశారు. రైతులు పనికి ఆహార పథకంలో భాగంగా లెవలింగ్, పూడికతీత తదితర పనుల గురించి గ్రామపంచాయతీలో దరఖాస్తు చేసుకోవాలని రైతులను కోరారు. నంగునూరు ఉప సర్పంచ్ దాసరి చంద్రకళ చెక్ పవర్ రద్దైన విషయం తెలిసిందే. వివిధ అభివృద్ధి పనులకై రెండవ సంతకం కొరకు నాలుగో వార్డు సభ్యులు దేవులపల్లి శోభకు చెక్ పవర్ పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ గ్రామ సభ ఆమోదించారు. ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్ హాజరై గ్రామసభను ఉద్దేశించి గ్రామ అభివృద్ధి గురించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, వార్డు సభ్యులు దేవులపల్లి శోభ, కొండిల్ల కనకవ్వ, గాడిపల్లి రాజేందర్ రెడ్డి, నాయకులు దేవులపల్లి కనకయ్య,గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్‌లకు కనీస వేతనం రూ26 వేలు ఇవ్వాలి

- ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలి
- కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా




నవతెలంగాణ-కొండపాక

కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్‌లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, వారిని వెంటనే క్రమబద్ధీకరించాలని ఐ.ఎఫ్.టీ.యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ డిమాండ్ చేశారు. గురువారం ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేజీబీవీ వర్కర్ల సమస్యల పరిష్కారం కోరుతూ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఎఫ్‌టీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ హాజరై మాట్లాడుతూ కేజీబీవీలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, వర్కర్లకు ఈఎస్ఐ, పి.ఎఫ్, వైద్య సౌకర్యాలు ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు, 2005లో కేజీబీవీలను ప్రారంభించారని, తెలంగాణ రాష్ట్రములో పెరుగుతున్న ధరల కనుగుణంగా వర్కర్ల వేతనాలు పెంచకుండా, వారిని పర్మినెంట్ చేయకుండా పని భారాన్ని పెంచడమే తప్ప, వర్కర్ లతో గొడ్డు చాకిరీ చేయించడమే పాలకుల విధానంగా మారిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ పద్మ, కవిత, మల్లిక, రజిత, అరుణ, దుర్గమ్మ, లావణ్య, శశిరేఖ, కవిత, షైనజ్ బేగం తదితరులు పాల్గొన్నారు.

హరిత హారం మొక్కలకు నీళ్లు

స్పందన



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని అంగడి కిష్టాపూర్, దామర కుంట గ్రామ శివార్లలో హరిత హారంలో నాటిన మొక్కలు గుర్తు తెలియని వ్యక్తులు అంటుపెట్టడంతో మొక్కలు కాలిపోయాయి. బుధవారం నవతెలంగాణ దినపత్రికలో 'హరిత హారం మొక్కలు అగ్నికి ఆహుతి, అధికారులు దేకో' అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. గురువారం మర్కుక్ ఎంపీవో రాజలింగం స్పందించి ఇరు గ్రామాల పంచాయతీ కార్యదర్శులను అప్రమత్తం చేసి మొక్కలకు నీళ్లను పోయించారు.

నేడు కొడకండ్ల వద్ద నీటి విడుదల



నవతెలంగాణ-గజ్వేల్ : గజ్వేల్ మండలం కొడకండ్ల బ్రిడ్జి వద్ద కూడవెల్లి వాగులోకి శుక్రవారం నీరు వదులుతున్నట్లు గజ్వేల్ మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెండ మధు అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 8 గంటలకు గజ్వేల్ మండలం కొడకండ్ల వద్ద నిర్వహించే ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు కదిలి రావాలని కోరారు.

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్ లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. పట్టణంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కొఠారి కమిషన్ సిఫార్సు చేసిన విధంగా కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 10 శాతం నిధులు, రాష్ట్ర బడ్జెట్ లో 30 శాతం నిధులు ఇవ్వాల్సి వుండగా, కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు విద్యారంగం పట్ల చిన్న చూపు చూస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం మూడు శాతానికి మించి విద్యకు నిధులు కేటాయించడం లేదని, కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ రంగ విద్యాసంస్థలను కుంటుపడేలా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం విద్యకు నిధులు తగ్గిస్తూ వస్తుందని, ఈ సారైనా బడ్జెట్లో 30 శాతం నిధులను విద్యారంగానికి కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా విద్యారంగాన్ని విస్మరించిందని, విద్యకు విలువ లేకుండా చేసిందని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అన్నారు. బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ గురువారం ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను పట్టణంలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కేవలం పార్లమెంట్ ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ప్రవేశపట్టిన ఎన్నికల బడ్జెట్ తప్ప విద్యార్థులకు, యువకులకు ఈ బడ్జెట్ ద్వారా ఏమీ ప్రయోజనం లేదన్నారు. యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్, విదేశీ యూనివర్సిటీలకు ప్రాధాన్యం ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంగెం మధు, జేరిపోతుల జనార్ధన్, జిల్లా కమిటీ సభ్యులు నవీన్, ప్రవీణ్, సాహిల్, సంతోష్, ఉపేంద్ర, ఫర్వీద్ తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగును ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-తొగుట

కంటి వెలుగును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని లింగంపేటలో గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ మంగ రేణుకా నర్సింలుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "సర్వేంద్రియానామ్ నయనం ప్రదానం" అన్నారు పెద్దలు. ప్రతి ఒక్కరికి కంటి చూపు ఎంతో ప్రదానం కాబట్టి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, వైద్య అధికారి రాధకిషన్,హెల్త్ సూపర్‌వైజర్ శ్యామల, ఏఎన్ఎం అనురాధ, రజిని, పంచాయతీ కార్యదర్శి నిఖిల, ఆశా కార్యకర్తలు స్వేచ్ఛా, కవిత, లావణ్య, పుష్పలత, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-గజ్వేల్

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని గజ్వేల్ ఏసీపీ రమేష్ బాబు తెలిపారు. గురువారం గజ్వేల్ ఐఓసీ సమీకృత భవనంలో పాత్రికేయులకు, పోలీసులకు, ఐఓసులో పనిచేసే ఎంప్లాయిస్‌కు కంటి వెలుగు పరీక్షల కోసం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయగా, గజ్వేల్ నియోజకవర్గ స్పెషల్ అధికారి ముత్యం రెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళితో కలిసి కంటి శిబిరాన్ని సందర్శించి చికిత్స చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కంటి పరీక్షల కేంద్రాన్ని అన్ని వర్గాల ప్రజలకు కంటి పరీక్షలు ఉచితంగా చేయించుకునేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ స్పెషల్ అధికారి ముత్యం రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కమిషనర్ విద్యాధర్, కౌన్సిల్ సభ్యులు మెట్టయ్య ఉన్నారు.



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలో నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు సెంటర్లను మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కౌన్సిలర్ ఎడ్ల అరవింద్ రెడ్డితో కలసి 22 వ వార్డులోనీ సంఘమిత్ర డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించారు. అదేవిధంగా 43, 8, 32, 23, 9 వార్డులలోని కంటి వెలుగు కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పయ్యావుల ఎల్లం, వరాల కవిత సురేష్ , మహేష్ , రాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పాఠశాలల సమగ్ర అభివృద్ధి



నవతెలంగాణ-మర్కుక్

ప్రభుత్వ పాఠశాలలు ప్రజల భాగస్వామ్యంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్,వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు అన్నారు. గురువారం మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన కీ.,శే.,సగుణ బాయి వేంకటేశ్వర రావుల జ్ఞాపకార్థం ఎల్‌ఈడీ 50 ఇంచుల టీవీని ప్రాథమిక పాఠశాలకు వారి కుమారులు చేబర్తి రామరావు, లక్ష్మణ్ రావులు, ఏంఈవో ఉదయ భాస్కర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అశోక్, ఉపసర్పంచ్ గుర్రాల స్వామితో కలసి అందజేశారు. అనంతరం ఎల్ఈడీ టీవీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాత రామారావు తను స్వంత గ్రామం, చదవుకున్న పాఠశాలకు ఎల్ఈడీ టీవీ అందజేయడం అభినందనీయమన్నారు. పాఠశాల మౌలిక సదుపాయాల కల్పనకు తమ వంతు కృషి చేస్తామన్నారు. దాతలు అందజేసిన సామాగ్రిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని, రాణించాలన్నారు. పాఠశాలల్లో మన ఊరు- మన బడి కార్యక్రమం క్రింద పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. దాత రామారావును శాలవతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు స్వాతి, సుదీష్ణ, నాగలక్ష్మి నాయకులు బీవీరావు, చేబర్తి రాహుల్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు గ్యార మల్లేశం, నాయకులు కృష్ణ, కొంతం గణేష్, అంజనేయులు, విద్యార్థులు, తదితరులున్నారు.



దూళ్మిట్ట హాస్టల్ పునర్ ప్రారంభించాలి



నవతెలంగాణ-మద్దూరు

దూళ్మిట్ట మండలం కేంద్రంలో ఎస్సీ హాస్టల్‌ను పునర్ ప్రారంభించాలని తహసీల్దార్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు అనంతరం తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు అనంతరం ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఆముదాల రంజిత్ రెడ్డి, సుద్దాల భాస్కర్ మాట్లాడుతూ దూళ్మిట్ట మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహం శిథిలావస్థలో ఉందని, విద్యార్థులను వారి వారి గ్రామాలకు పంపించడం జరిగిందన్నారు. 10 వ తరగతి విద్యార్థులకు అధిక క్లాసులు నిర్వహించడం జరుగుతున్న నేపథ్యంలో హాస్టల్ విద్యార్థులు హాజరు కాలేక పోతున్నారని వారు తెలిపారు. ఈ విషయంపై తక్షణమే స్పందించి అద్దె భవనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ కొత్త భవనాన్ని నిర్మించాలని, దూళ్మిట్ట మండల కేంద్రంలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చేర్యాల డివిజన్ నాయకులు గుండె అరుణ్, హాస్టల్ విద్యార్థులు సుద్దాల వంశీ, అరవింద్, హరి ప్రసాద్ , కిషోర్, సంజయ్, రాజు, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం

- మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తెలంగాణ ధాన్యాగారంగా మారిందని మెదక్ ఎంపీ, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎంపీ ఢిల్లీ నుంచి చరవాణిలో మాట్లాడుతూ కూడవెల్లి వాగు పరిసర ప్రాంతాల్లో రైతులు పెద్ద ఎత్తున పంటలు సాగు చేశారని హర్షం వ్యక్తం చేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో వాగులో నీటి మట్టం తగ్గి పంటలు ఎండిపోయే అవకాశాలు ఉన్నాయన్నారు. రైతుల విజ్ఞప్తి మేరకు సీఎం కేసీఆర్, మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం కొడ కండ్ల వద్ద కూడవెల్లి వాగులోకి మల్లన్న సాగర్ జలాలను విడుదల చేస్తామని తెలిపారు. తెలంగాణ రాక ముందు వర్షాకాలంలో కూడవెల్లి వాగు ఎండిపోయిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. పంటలు సాగు చేసిన రైతులు వంట పొలాలు ఎండిపోవడంతో నానా కష్టాలు పడ్డారని గుర్తు చేశారు. దుబ్బాక నియోజకవర్గం రైతుల పక్షాన సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కొడకండ్ల వద్ద జరిగే కార్యక్రమానికి దుబ్బాక, తొగుట, అక్బర్‌పేట- భూంపల్లి, మిరుదొడ్డి మండలాల ప్రజా ప్రతినిధులు, నామినేటెడ్ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గూడెంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గూడెం గ్రామంలో రూ.20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ దేవా రాజశ్రీతో కలిసి జెడ్పీటీసీ కనగండ్ల కవిత గురువారం శంకుస్థాపన చేశారు. ఎఎంసీ చైర్మన్ రాజయ్య, వార్డ్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, పంచాయతీ కార్యదర్శి లావణ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలి

నవతెలంగాణ-తొగుట

పెరిగిన ధరలకనుగుణంగా కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని ఆశా కార్యకర్తలు డిమాండ్ చేశారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారి డాక్టర్ రాధకిషన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 26 వేల మంది ఆశా వర్కర్లు పని చేస్తున్నారన్నారు. గత 18 సంవత్సరాలుగా రాష్ట్రంలోని పేద ప్రజలకు ఆరోగ్య సేవ లందిస్తున్నామన్నారు. పారితోషికాల పనితో పాటు పారితోషికాలు లేని అనేక అదనపు పనులు కంటి వెలుగు, లెప్రసీ తదితర పనులు చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పనిభారం గతంతో పోలిస్తే అనేక రెట్లు పెరిగిందన్నారు. ఇన్ని పనులు చేస్తున్నా ఆశాలకు నేటికీ ఫిక్సిడ్ వేతనం అమలు చేయడం లేదని విమర్శించారు.పెన్షన్, ఇ.ఎస్.ఐ, ఉద్యోగ భద్రత, కనీసం ప్రసూతి సెలవులు కూడా ప్రభుత్వం నేటికీ నిర్ణయం చేయలేదన్నారు.పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉందని గుర్తు చేశారు. కావున రాష్ట్రంలో పని చేస్తున్న ఆశాల సమస్యల పరిష్కారం కోసం ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో తగిన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు వినోద, రాజకల, స్వరూప, సునంద, భాగ్యలక్ష్మి, కనకవ్వ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-దుబ్బాక, దుబ్బాక రూరల్

ఆశా వర్కర్లకు కనీస వేతనాన్ని రూ.26 వేలు అమలుచేయాలని కోరుతూ గురువారం దుబ్బాక మండలం రామక్కపేట, తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం వైద్యాధికారులకు వినతిపత్రాలు అందజేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు జి.భాస్కర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో సుమారు 26 వేల మంది ఆశా వర్కర్లు పని చేస్తున్నారనీ గత 18 సం.రాల నుంచి రాష్ట్రంలోని పేద ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారని వివరించారు. వీరంతా మహిళలు బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారన్నారు. పనిభారం గతంతో పోలిస్తే అనేక రెట్లు పెరిగిందన్నారు. బడ్జెట్ సమావేశాలలో తగిన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల, శ్యామల, భాగ్యలక్ష్మి, సంతోష, లత, శోభ, భారతి, దేవలక్ష్మీ, రజిత, మమత పాల్గొన్నారు.



పదోన్నతుల షెడ్యూల్‌లో అవకాశం కల్పించకపోవడం పట్ల నిరాశ


నవతెలంగాణ-చేర్యాల

ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఉపాధ్యాయుల పదోన్నతుల షెడ్యూల్‌లో తమకు అవకాశం కల్పించక పోవడం పట్ల తీవ్ర నిరాశకు గురవుతున్నామని భాషాపండితులు, పీఈటీలు ఆవేదన వ్యక్తం చేశారు. పండిత, పీఈటీ, ఐక్యవేదిక పిలుపు మేరకు తమ న్యాయమైన కోర్కెను తీర్చుకోవడానికి తమ జాబ్ చార్ట్ ప్రకారంగా 6,7,8 తరగతులను మాత్రమే బోధించి 9,10 తరగతులకు వెళ్లకుండా ఫిబ్రవరి 1 నుంచి సహాయ నిరాకరణ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఇప్పటికే వినతి పత్రాలను అందజేసినట్లు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా పదోన్నతులకు నోచుకోకుండా దశాబ్దాలుగా ఒకే క్యాడర్‌లో ఉండి వెట్టి చాకిరీ చేస్తున్నామన్నారు. తమ బాధను అర్థం చేసుకుని న్యాయమైన డిమాండ్ కొరకు సహాయనిరాకరణ చేస్తున్న భాషాపండితుల పట్ల సానుకూల వైఖరి ప్రదర్శించాలని కోరారు. అధికారుల దృష్టికి వ్రాతపూర్వకంగా తీసుకు వెళ్లాలని చేర్యాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘ అధ్యక్షులు బింగి నరేందర్‌కు సహాయ నిరాకరణ పత్రం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుళ్ళపల్లి తిరుమల కాంతికృష్ణ , పి.ధర్మారెడ్డి , ఏ.నవీన్, ఆర్. శ్రీనివాస్, ఎల్.మల్లయ్య, బి. శ్రీనివాస్, ఎం. శ్రీనివాస్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చేయి

- బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్ : బీజేపీ ప్రభుత్వ హయాంలో అన్ని బడ్జెట్‌లు ప్రజావ్యతిరేక స్వభావంతో కూడుకున్నవేనని, వాటన్నింటిలో తాజా బడ్జెట్ అత్యంత చెత్తదని, తెలంగాణకు ఈ బడ్జెట్‌లో ఏమీ ఇవ్వకుండా మొండి చేయి చూపించారని బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి అన్నారు. గురువారం 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ రానున్న ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశంలో అసమానతలను మరింత పెంచేందుకే ఉపయోగపడుతుందన్నారు. విద్య, వైద్యంపై మొండి చేయి చూపిందన్నారు. రైతుల పొట్ట కొట్టి కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టేదని, తెలంగాణ కు ఈబడ్జెట్‌లో ఏమీ ఇవ్వకుండా మొండి చేయి చూపించిందన్నారు. ఉపాధి హామీ పథకానికి కేటాయింపులను తగ్గించిన కేంద్రం నిరుపేదల పొట్ట కొట్టిందన్నారు

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడిని కాపాడిన ఎస్సై



నవతెలంగాణ-మద్దూరు : మద్దూరు మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ రేబర్తి గ్రామానికి చెందిన ఓ యువకుడిని మద్దూరు ఎస్సై నారాయణ మానవత్వంతో స్పందించి తన సొంత వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడిని సకాలంలో స్పందించి పోలీస్ వాహనంలో ఆసుపత్రికి తరలించి యువకుడి ప్రాణాలు కాపాడిన ఎస్సై నారాయణను మండల ప్రజలు ప్రశంసించారు.

రేబర్తిలో మన ఊరు మనబడి పనులు ప్రారంభం



నవతెలంగాణ-మద్దూరు : మండలంలోని రేబర్తి గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాల భవన నిర్మాణానికి రూ.1.13 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో చేపట్టనున్న భవన నిర్మాణ పనులకు సర్పంచ్ నాంపల్లి సరిత చంద్రశేఖర్ శంకుస్థాపన చేశారు . ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల బలోపేతానికి ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ డాకు రి లక్ష్మీ వెంకట్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యా యులు శ్రావణ్ కుమార్, ఉపాధ్యాయుల బృందం, వార్డ్ సభ్యులు, పంచాయతి కార్యదర్శి మాధవ్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రేబర్తిలో

తహసిల్దార్ అక్రమాలు చేశారంటూ కుకునూరు పల్లిలో బాధితుల ధర్నా

ఆత్మహత్యాయత్నం, రాస్తారోకో ధర్నా

నవతెలంగాణ కొండపాక

కుకునూరుపల్లి తహసిల్దార్ ఆశాజ్యోతి లంచం తీసుకొని అక్రమాలకు పాల్పడుతున్నారని కుకునూరు పల్లిలో బాధితులు ధర్నా, రాస్తారోకో, ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన 533 సర్వే నంబర్ లోని భూమి కొన్ని సంవత్సరాల క్రితం జరిగిన లావాదేవీలు ఇటీవల తెర మీదికి వచ్చాయి. గతంలో అమ్మిన ప్పటికీ మళ్లీ తనదేనంటూ సదరు భూమి వ్యక్తులు తెరమీదకి రావడంతో గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన ఈగ శంకరయ్య కొనుగోలు చేసి కబ్జాలో ఉన్న 7 గుంటల భూమిని గతంలో అమ్మిన కొండయ్య భార్య కమల పేరున పౌతి చేశారంటూ శంకరయ్య కుటుంబీకులతోపాటు పలువురు ధర్నాకు దిగారు. ఈగ శంకరయ్య కుమారుడు తిరుపతి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అక్కడే ఉన్నవారు, పోలీసులు గమనించి అడ్డుకున్నారు. తహసీల్దార్ లంచాలు తీసుకుని పౌతి చేశారని, తమకు న్యాయం



చేయాలంటూ ధర్నా చేశారు. రోడ్డుపై కొద్దిసేపు రాస్తారోకో చేశారు. అనంతరం తహసీల్దార్‌ను నిలదీశారు. కలెక్టర్ తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. లంచాలు తీసుకొని పనిచేసిన తహసిల్దార్‌ను సస్పెండ్ చేయాలని నినాదాలు చేశారు. అలాగే ఇదే సర్వే నెంబరులో గతంలో తాము కొనుగోలు చేసినప్పటికీ కాగితాలు సృష్టించి పౌతి చేశారని సర్పంచ్ భర్త నరేందర్ సైతం ఆందోళనకు



దిగాడు. తాము కొన్న రిజిస్ట్రేషన్ కాగితాలు చూపించినప్పటికీ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతుందన్నారు. లంచాలు తీసుకొని వారి పేరున కాగితాలు మార్చారని ఆరోపించారు. కాగితాలు సృష్టించి రిజిస్ట్రేషన్లు చేస్తూ వివాదాస్పదం చేస్తున్నారని వారు ఆరోపించారు. తహసిల్దార్‌పై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వారు అధికారులను కోరారు.

బడ్జెట్ సమావేశంలో ఆశవర్కర్లకు పనికి తగ్గ వేతనాలివ్వాలి

- కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలి
- పీహెచ్సీ వైద్యాధికారులకు సీఐటీయూ వినతి

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

ఏపీ మాదిరిగా తెలంగాణలో పని చేస్తున్న ఆశవర్కర్లకు కనీసం వేతనాలు ఇవ్వాలని, రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశ వర్కర్లకు తగిన బడ్జెట్ కేటాయించాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు జి. భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రామక్క పేట, తిమ్మాపూర్ పీహెచ్‌సీల ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశవర్కర్లతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం ఇరు పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్లకు వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు జి. భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 26వేల మంది ఆశా వర్కర్లు పని చేస్తున్నారని, వీరంతా బడుగు, బలహీన వర్గాలకు చెందిన మహిళ ఆశవర్కర్లని అన్నారు. వీరంతా గత 18 సంవరాల నుంచి





రాష్ట్రంలోని పేద ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తూ.... పారితోషికాల పనితో పాటు పారితోషికాలు లేని అనేక అదనపు పనులు (కంటి వెలుగు, లెప్రసీ తదితర పనులు) ఈ ఆశ వర్కర్లే చేస్తున్నారని తెలిపారు. పనిభారం గతంతో పోలిస్తే అనేక రెట్లు పెరిగిందే... కానీ ఇన్ని పనులు చేస్తున్న ఆశాలకు నేటికీ ఫిక్సిడ్ వేతనం అమలు చేయడం లేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. పెన్షన్, ఈ.ఎస్.ఐ, ఉద్యోగ భద్రత,కనీసం ప్రసూతి సెలవులు కూడా ప్రభుత్వం నేటికీ ఆశాలకు ఈ ప్రభుత్వం నిర్ణయించలేదన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ఇస్తున్నట్లు తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆశాలకు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకనుగుణంగా కనీస వేతనం చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉందన్నారు. ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో రాష్ట్రంలో పని చేస్తున్న ఆశాల సమస్యల పరిష్కారం కోసం తగిన బడ్జెట్ రూపొందించాలని కోరారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల,శ్యామల, భాగ్యలక్ష్మి,సంతోష,లత, శోభ,భారతి, దేవలక్ష్మీ,రజిత, మమత తదితులు పాల్గొన్నారు.

బుదేరా హత్య కేసు మిస్టరీ ఛేదన

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని బుదేరా వద్ద హత్య చేసి శవాన్ని గుర్తు పట్టకుండా కాల్చివేసిన ఘటనను మునిపల్లి పోలీసులు ఛేదించారు. సంగారెడ్డి డీఎస్పీ రవీందర్ రెడ్డి గురువారం బుదేరా పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు పూర్వాపరాలను వెల్లడించారు. గతనెల 28వ తేదీన బుదేరా వద్ద ఒక వ్యక్తి హత్యకు గురై శరీరం కాలిపోయి ఉండగా.. గ్రామస్తులు, మృతుని కుటుంబ సభ్యులు బుదేరా గ్రామానికి చెందిన కోల్‌కుంద కొమురయ్యగా గుర్తించారు. అయితే ఇందుకు సంబంధించిన ఘటనలో అదే గ్రామానికి చెందిన కోలుకు ఒద ఆంజనేయులును పోలీసులు విచారించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. పాత కక్షలు మనసులో పెట్టుకుని నిందితుడు ఆంజనేయులు గతనెల 27వ తేదీ సాయంత్రం మద్యం తాగుదామని కొమురయ్యను తన మోటార్ సైకిల్ పై తీసుకెళ్లాడు. మద్యం తాగిన అనంతరం తలపై రాయితో కొట్టి, తర్వాత కత్తితో పొడిచాడు. మరణించిన తర్వాత బైక్



నుండి పెట్రోల్ తీసుకుని దహనం చేశాడు. కాగా నిందితుడు ఆంజనేయులు వాడిన మోటార్ సైకిల్, కత్తి, మృతుని మొబైల్ మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి ఆధారం లేని ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకుని ఛేదించిన కొండాపూర్ వలయాధికారి సంతోష్‌కుమార్, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ చల్లా రాజశేఖర్ సిబ్బంది కృష్ణ, గణపతి, పాండు, హనీఫ్ జగదీష్‌లను డీఎస్పీ రవీందర్ రెడ్డి ప్రశంసించారు.

డబుల్ ఇండ్ల కోసం నేడు ధర్నా



నవతెలంగాణ-జహీరాబాద్

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం నేడు నిర్వహించ తలపెట్టిన ధర్నాను దిగ్విజయం చేయాలని సీఐటీయూ జిల్లా సహా కార్యదర్శి ఎస్ మహిపాల్ విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వివిధ ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వేలాది మంది అర్హులు ఉన్నప్పటికీ కేవలం ప్రభుత్వ నిర్మించిన 312 ఇళ్లను మాత్రమే లాటరీ పద్ధతి తీసి కేటాయించిందని, ఇంకా సుమారుగా 800 ఏళ్ళు పెండింగ్ లోనే ఉన్నాయని ఎప్పుడు పూర్తవుతాయన్నారు. అవి పూర్తి అయ్యే పరిస్థితి లేదని, పూర్తయినా పూర్తిస్థాయిలో పేదలకు అందే అవకాశం లేదన్నారు. కాబట్టి వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించి ప్రభుత్వం ప్రకటించిన 3 లక్షల రూపాయలు ఇచ్చి పేదలను ఆదుకోవాలని సొంతింటి కల నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జహీరాబాద్లో కేటాయించిన 312 ఇళ్లలో అనర్హులకు వచ్చిన ఇళ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై నేడు జరిగే తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బక్కన్న, ఐద్వా నాయకులు శాంతమ్మ, డివైఎఫ్ఐ నాయకులు తిరుపతి, ఆవాజ్ నాయకులు ముజాహిద్, సలీముద్దీన్, పట్నం నాయకులు యాదుల్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేస్తాం

2వ వార్డ్ కౌన్సిలర్ బాలమణి

నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేస్తామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ బొల్లేపల్లి బాలమని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం రెండో వార్డులో సీసీ రోడ్డు పనులను ఆమె పరిశీలించారు. పనులు నాణ్యతతో జరుగుతున్నాయని పనులు శరవేగంగా పూర్తి చేసి వార్డులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆమె చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా గజ్వేల్ పట్టణ అభివృద్ధికి కృషి చేయలేదని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో మున్సిపల్ అభివృద్ధికి రూ.23 కోట్లు మంజూరు చేసి అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆమె గుర్తు చేశారు. ఈ నిధులు మొదటి దశలో ఆమె చెప్పారు. రెండో దశలో మరిన్ని నిధులు మంజూరు చేస్తారని ఆమె పేర్కొన్నారు. వార్డుకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు ఆమె చెప్పారు. వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిల కృషి



మరువ లేనిదన్నారు. గజ్వేల్ మున్సిపల్ అభివృద్ధి విషయంలో అండర్ డ్రైనేజీ ఇప్పటికే రూ.100 కోట్లు కేటాయించి పనులు పూర్తి చేస్తున్నారన్నారు మరో రూ.45 కోట్లు అవసరం ఉన్నాయని ఇప్పటికే ప్రతిపాదన పంపినట్లు ఆమె గుర్తు చేశారు. మురికి నివారణకు చర్యల్లో భాగంగానే పనులు శరవేగంగా పూర్తి చేస్తున్నారన్నారు.

ప్రజాప్రయోజనాలకు విరుద్ధమైన బడ్జెట్

నవతెలంగాణ-బెజ్జంకి : పేద, మధ్యతరగతి,కార్మికుల ప్రయోజనాలకు విరద్ధంగా రూపొందించి ప్రవేశపెట్టిన బడ్జెట్ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ అని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) గ్రామశాఖ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశంలోని ప్రజలను నిరాశ బడ్జెట్ అన్నారు. కుబేరుల అధేశాల మేరకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ రూపొందించారని అసహనం వ్యక్తం చేశారు. వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకోవాలని డిల్లీలో పోరాటం చేసిన చారిత్రాత్మక ఐక్య రైతు ఉద్యమంపై



ప్రతీకారం తీర్చుకునేలా గ్రామీణ ఉపాధి హామీ, ఎంజీఎన్ఆర్ఈజీఏ, ఆహార భద్రత, ఎరువుల సబ్సిడీ వంటి వాటిపై భారీగా కోత విదించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల సామాన్య ప్రజలు, కార్మికులకు నిరాశే మిగిలిందని ఒరిగిందేమిలేదన్నారు. మండల కమిటీ సభ్యులు కుంట సత్తయ్య, సాయికృష్ణ, కుంట శ్రీనివాస్, గాజరాజు, చంద్రయ్య, నర్సింగం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యా రంగానికి బడ్జెట్‌లో 30శాతం నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రభుత్వ విద్యారంగానికి బడ్జెట్లో 30శాతం నిధులు కేటాయించాలిని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం.సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పీడీఎస్‌యూ జిల్లా కమిటీ సమావేశాన్ని జిల్లా ఆఫీసులో నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. ఈనెల 3న ప్రారంభం అయ్యే బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలలో ప్రవేశపెట్టబోయే మొత్తం బడ్జెట్లో 30శాతం నిదులు ప్రభుత్వ విద్యారంగానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. వందలాది విద్యార్థుల త్యాగాలతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నేడు ప్రభుత్వ విద్యా రంగం అనేక సమస్యల తో కొట్టువిట్టాడుతున్నదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 17శాతం కేటాయించగా.. తెలంగాణ ప్రభుత్వం 7శాతం కేటాయింపులు చేయడం సరికాదన్నారు. ద్యార్థులు లేరనే సాకుతో నేడు 1300లకు పైగా ప్రభుత్వ పాఠశాలలు మూసి వేయాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదన్నారు. రాష్ట్రంలో



ఇంతవరకు టీచర్ ఉద్యోగాలు భర్తీ లేదని.. కేవలం కొన్ని గురుకుల టీఆర్‌టీ ఉద్యోగుల భర్తీ పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. కాబట్టి విద్యారంగానికి పెద్దపీట వేసే విధంగా బడ్జెట్‌లో 30శాతం నిదులు కేటాయించాలన్నార. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళనా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. పీడీఎస్‌యూ జిల్లా నాయకులు ప్రసాదు, సంతోష్, గంజి అర్షద్ , ఆకాష్, రామకృష్ణ, సిద్ధు, శ్రీనాథ్, సుభాష్, నర్సింలు, నవీన్, విల్సన్ పాల్గొన్నారు.

బాల కార్మికులకు విముక్తి

జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

నవతెలంగాణ-మెదక్ రూరల్

ఆపరేషన్ స్మైల్ తొమ్మిదో బృందం దాడులలో 98 మంది బాల కార్మికులకు విముక్తి కల్పించడం జరిగిందని జిల్లా ఎస్పీ పి రోహిణి ప్రియదర్శిని తెలిపారు. గురువారం జిల్లా ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ గత నెల రోజులుగా మెదక్ జిల్లా ఆపరేషన్ స్మైల్ తొమ్మిదో బృందం దాడులు నిర్వహించి బాలకార్మికులను పట్టుకొని వారిని పని నుంచి విముక్తి కలిగించడం జరిగిందన్నారు. బట్టల షాప్ లలో, ఆటో మొబైల్ షాపుల్లో పని చేస్తున్న98 మంది బాల కార్మికులను గుర్తించినట్లు తెలిపారు. ఇందులో 22 మంది బాలికలు, 76 మంది బాలురు ఉన్నారని తెలిపారు. వీరిని సీడబ్ల్యూసీ డీసీపీఓకు అప్పగించడం జరిగిందన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే 100, 1098 నంబర్లకు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు.



డా.ఎర్రోళ్ల శ్రీనివాసిన కలసిన సర్పంచ్



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ సర్పంచ్ జన్మదినం పురస్కరించుకొని గురువారం రాష్ట్ర వైద్య శాఖ మౌలిక సదుపాయాల కల్పన చైర్మన్ డా.ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డితో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ యవగారి సంతోష్ రెడ్డి, బీఆర్ఎస్ మర్కుక్ గ్రామాధ్యక్షులు తడిసిన అజయ్ రెడ్డి, నాయకులు సాయిని మహేష్, మెర్సు శ్రీనివాస్ రెడ్డి, పాపొల్ల రాజు,బి. మల్లేష్, తదితరులున్నారు.

ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో కంటి వెలుగు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-దుబ్బాక

కంటి వెలుగు కార్యక్రమం ద్వారా నేత్ర సమస్యలు తెలుసుకొని వాటికి సంబంధించిన మందులు,కళ్లద్దాలు ఇవ్వడం తద్వారా దృష్టిలోప నివారణ చేయడమే కంటి వెలుగు ప్రధాన లక్ష్యమని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి స్పష్టం చేశారు. దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటుచేసిన (20వ వార్డుకు సంబంధించిన) కంటి వెలుగు కేంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ వనిత, వార్డు కౌన్సిలర్ లొంక రాజవ్వ లచ్చయ్యతో కలిసి గురువారం ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళి,గన్నె భూమిరెడ్డి, లొంక నరేందర్,కంటి వెలుగు క్యాంపు సిబ్బంది ఉన్నారు.

ఉచిత హోమియో వైద్యం



నవతెలంగాణ-సిద్దిపేట

శ్రీ షిరిడి సాయిబాబా సేవా సంస్థ ట్రస్ట్, అద్వైత ఆయుర్వేద హోమియోపతి సిద్దిపేట శాఖ వారి ఆధ్వర్యంలో శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ఉచిత హోమియో వైద్యం నిర్వహించి, మందులను అందించినట్లు శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం అధ్యక్షులు గందె శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి కృష్ణమూర్తి, డాక్టర్ గాయత్రి, డాక్టర్ దేవేందర్ , మేనేజర్ శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి వడితల ప్రభాకర్ రావు, భక్తులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా రవీందర్ గౌడ్



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం అక్కెనపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా రవీందర్ గౌడ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో కూడా రవీందర్ గౌడ్ ప్రిన్సిపాల్‌గా పని చేశారు. ఇదివరకు ప్రిన్సిపాల్ ఉన్న సైదిరెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరించారు.

గ్రామాల అభివృద్ధిలో రాజకీయాలు వద్దు



నవతెలంగాణ-రాయపోల్ : గ్రామల అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయడం సరికాదని రాయపోల్ బీజేపీ మండల అధ్యక్షులు మాదాస్ వెంకట్ గౌడ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, సీఎం కేసీఆర్ నిధులు మంజూరు చేశారని తప్పుడు ప్రచారం చేయడం సమంజసం కాదన్నారు. ఎందుకంటే ఎన్ఆర్ఈజీఎస్ నిధులు కేంద్ర ప్రభుత్వం నిధులు. ఆ నిధులను ఎంపీ, మంత్రి కృషితో ముఖ్యమంత్రి మంజూరు చేశాడని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. గ్రామపంచాయతీలు ఏ నిధుల ద్వారా పనిచేస్తున్నాయో సర్పంచ్‌లందరికీ తెలుసన్నారు. సర్పంచ్‌లు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు.

కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ : ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలను ప్రతి ఒక్కరూ చేసుకోవాలని హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీష్ అన్నారు. గురువారం హుస్నాబాద్‌లో కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ సర్కిల్ పోలీసులు కంటి పరీక్షలు చేయించుకున్నారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం హుస్నాబాద్ సర్కిల్ పోలీస్ అధికారులకు సిబ్బందికి కంటి పరీక్షలు చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సీఐ కిరణ్, ఎస్ఐ శ్రీధర్, అక్కన్నపేట ఎస్ఐ వివేక్, కోహెడ ఎస్ఐ నరేందర్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో చేనేత రంగానికి తీరని అన్యాయం

నవతెలంగాణ-సిద్దిపేట

పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో చేనేత రంగానికి దేశవ్యాప్తంగా కేవలం 324.96 కోట్లు కేటాయించడం చేనేత రంగానికి తీరని అన్యాయం చేసిందని పట్టణ బీఆర్ఎస్ బీసీ సెల్ కోఆర్డినేటర్ , సిద్దిపేట చేనేత సంఘం కార్యదర్శి ముదిగొండ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ రూ.324.96 కోట్ల నుంచి రూ.124.96 కోట్లు కేంద్రంలోని హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ ఉద్యోగుల జీతభత్యాలకే పోతాయని, మిగిలిన రూ.200 కోట్లను దేశంలోని 29 రాష్ట్రాలలోని చేనేత కార్మికులకు ఏ విధంగా సర్దుబాటు చేస్తారో వారికే తెలియాలన్నారు. బడ్జెట్ లో చేనేత రంగాన్ని మరింత సంక్షోభంలో నెట్టే విధంగా నిధులు కేటాయింపు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.1200 కోట్లు కేటాయించి చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పిస్తుందన్నారు.



కేంద్ర బడ్జెట్లో రాష్టానికి అన్యాయం

బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాంరెడ్డి

నవతెలంగాణ-తొగుట

కేంద్ర బడ్జెట్‌లో మరోసారి తెలంగాణను మొండి చేయి చూపారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. గురువారం కేంద్ర బడ్జెట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం తెలంగాణకు ఒక మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ కూడా మంజూరు చేయలేదన్నారు. తెలంగాణకు ఐఐఎం లేదని, తెలంగాణకు కొత్తగా నవోదయ విద్యాలయాలను ఎందుకు మంజూరు చేయడం లేదని ప్రశ్నించారు. కాజీపేట రైల్ కోచ్ ఫ్యాక్టరీ, నిజామాబాద్‌లో పసు పు బోర్డు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు మరిచి పోయారన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తుంటే, కేంద్రం నిధుల్లో కోత విధించడం సరికాదన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ మంగ రేణుక నర్సింలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమేర్, నాయకులు ధనుంజయ, కర్ణాకర్, రవి తదితరులు ఉన్నారు.



యాసంగి వరి నాటులో మోగి పురుగు



నవతెలంగాణ-మర్కుక్

యాసంగి వరి నాటులో మోగి పురుగు ఎక్కువగా ఆశిస్తోందని, రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మర్కుక్ మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాలలో రైతుల వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారుమడిలో మోగి పురుగు ఆశిస్తే మొక్కలు, పిలక దశలో ఈనిన తరువాత తెల్లకంకులు బయటకు వస్తాయన్నారు. ఆలస్యంగా ముదురు నారు నాటడం, కరువు పరిస్థితులు, తక్కువ రాత్రి ఉష్ణోగ్రతలు ఉండి, సూర్యరశ్మి రోజుకు 7 గంటలు కంటే ఎక్కువ, నత్రజని తక్కువగా వాడటం వలన కాండం బలహీనం కావడం ఈ పురుగు ఆశించడానికి అనుకూలమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రజినీకాంత్ రైతులు తదితరులున్నారు.

పరివేదలో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ

నవతెలంగాణ-కోహెడ

మండలంలోని పరివేద గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఒకటవ వార్డులో సీసీ రోడ్డుకు ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వాడవాడలా సీసీ రోడ్ల నిర్మాణానికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు. అనంతరం వార్డు సభ్యురాలు నాగెల్లి సౌజన్య అశోక్‌ల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తడకల రాజిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆవుల మహేందర్, సీనియర్ నాయకులు నాగరాజు, కొక్కుల సురేష్, ఎంపీటీసీ వేముల శ్రీనివాస్, జాగిరి కుమారస్వామి, సర్పంచ్ లింగం గీతాంజలి సీతారి, ఉపసర్పంచ్ గవ్వ వీరారెడ్డి, పిఆర్ఏఈ మజీద్, వార్డు సభ్యులు పెండ్యాల సంపత్ రెడ్డి, నాగెల్లి సౌజన్య అశోక్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏడబోయిన రాంచంద్రం, కార్యదర్శి మమత, నాయకులు బొప్పనపల్లి రాజయ్య, పులి లక్ష్మయ్య, కొండా కనుకయ్య, అందే బాబు సుంకే బాలయ్య, సుంకే సంపత్, అందే శ్రీనివాస్, కొత్తపల్లి రాములు, లింగం చంద్రయ్య, కాత సాగర్, తదితరులు పాల్గొన్నారు.



పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి భూమిపూజ



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల్ పరిధిలోని ఇటిక్యాల గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణంకు గురువారం ఉదయం భూమి పూజ చేశారు. గ్రామ ముదిరాజ్ సంఘము ఆధ్వర్యంలో అమ్మవారి గుడి కోసం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రవికంటి చంద్రశేఖర్ గుప్త , రాష్ట్ర బీసీ రత్న అవార్డు గ్రహీత జగదేవపూర్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాగుల రాజు ముదిరాజ్ , యువజన అధ్యక్షుడు హేమ సురేష్, ముదిరాజ్ సంఘం మహిళా అధ్యక్షురాలు కొన్నే జయమ్మ, మండల కోశాధికారి కొంపల్లి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు రొయ్యల కరుణాకర్, మండల యువజన ప్రధాన కార్యదర్శులు తీగుళ్ల బాలకిషన్, చెక్కల పరమేశ్వర్, ఇటిక్యాల గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కోడారి రమేష్ ఉప సర్పంచ్ స్వామి, ఉపాధ్యక్షుడు రాము, సాయిలు, జానకి రాములు, ముదిరాజ్ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వం

నవతెలంగాణ-సిద్దిపేట

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి అన్యాయం జరిగిందని, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్నదని ఏఐపీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు మన్నె కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక భగత్ సింగ్ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను ఏఐపీఎస్‌యూ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొఠారి కమిషన్ సిఫార్సు చేసిన విధంగా కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 10 శాతం నిధులు, రాష్ట్ర బడ్జెట్ లో 30 శాతం నిధులు కేటాయించాల్సి వుండగా రెండు ప్రభుత్వాలు విద్యారంగాన్ని అన్యాయానికి గురి చేస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో 30 శాతం నిధులను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఐపీఎస్‌యూ జిల్లా కన్వీనర్ ఒగ్గు రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సాయి, శేకర్ , ప్రశాంత్, నాగరాజు, దిలీప్, కృష్ణ, జిల్లా నాయకురాలు రవళి పాల్గొన్నారు.



నూతన కలెక్టర్‌ను కలిసిన ఎంపీపీ

నవతెలంగాణ-చేగుంట

నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషాను గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి, మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ సర్పంచ్ కాశ బోయిన భాస్కర్, చందాయిపేట సర్పంచ్ బుడ్డస్వర్ణలత భాగ్యరాజ్, ఉపసర్పంచ్ సంతోష్, షేర్ పల్లి సర్పంచ్ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

